# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

## ప్రాజెక్టులకు జలకళ.. పర్యాటకం జోరు



సంపుటి : 09 సంచిక : 200 పేజీలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం- 28 - జూలై- 2025

## చిటికెలో తిరుమల శ్రీవారి దర్శనం..

ఎటువంటి టికెట్ లేకుండా.. ఇంకా చెప్పాలంటే..

ముందస్తు ప్రణాళిక లేకుండా తిరుమల వెళ్లే వారికి ఆ దేవదేవుని దర్శించుకునేందుకు సులువైన మార్గాలు చాలా ఉన్నాయి.



తిరుపతి : తిరుమలలో కొలువు తీరిన ఆ దేవదేవుడు, కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామికి ప్రపంచ వ్యాప్తంగా భక్తులున్నారు. ఆ స్వామి వారిని దర్శించుకునేందుకు వారంతా ముందస్తు ప్రణాళికతో తిరుమలకు తరలి వస్తారు. కానీ ఏ మాత్రం ముందస్తు ప్రణాళిక లేకుండా మిగతా..2లో

## కేటీఆర్, సీఎం రమేశ మధ్య మాటల యుద్ధం

స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కేటీఆర్ కు ప్రశాస్త్రాలు సంధించిన కాంగ్రెస్ నేత

కేటీఆర్ ఎలాంటి వాడన్నది రాష్ట్ర ప్రజలు గమనించాలని అన్నారు.



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ మధ్య మాటల యద్ధం తెలంగాణలో రాజకీయ వేడిని రగిల్చింది. కేటీఆర్, సీఎం రమేశ్ ల పరస్పర ఆరోపణల వ్యవహారంలో బీజేపీ, మిగతా..2లో

## మన ఖర్మ కాలి రేవంత్ రెడ్డి..

- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి నిప్పులు చెరిగారు.
- మన ఖర్మ కాలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యాడన్నారు.
- అటు ఇటు కానోడు పరిపాలిస్తే.. ఇలాగే ఉంటుందని చెప్పారు.




## బాలికలను పరామర్శించిన బీఆర్ఎస్ నేత హరీశ్ రావు



- నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలోని బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజనింగ్
- అస్వస్థతకు గురైన బాలికలు

హైదరాబాద్: నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలోని బాలిక వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ జరగడంపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు స్పందించారు. ఫుడ్ పాయిజన్ కు గురై చికిత్స పొందుతున్న బాలికలను హరీశ్ రావు నేడు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నుంచి మాటలు కాదు... చేతలు కావాలని స్పష్టం చేశారు. మిగతా..2లో

## చంద్రబాబు పోరాడుతున్నారు..

# మరి రేవంత్ ఏం చేస్తున్నారు..

- పసుపు రైతుల కోసం కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్‌రెడ్డి ఒక్క ఉత్తరం కూడా ఎందుకు రాయలేదని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు.
- ఈ విషయంపై కాంగ్రెస్ నేతలను నిలదీయాలని పిలుపునిచ్చారు.
- నకిలీ విత్తనాలు అమ్ముతుంటే స్థానిక మంత్రి ఏం చేస్తున్నారు..? అని నిలదీశారు.

## కవిత ప్రశ్నల వర్షం




వరంగల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మిర్చి రైతుల కోసం ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పోరాడుతున్నారని.. కానీ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ఫ్లైట్‌మోడ్‌కు వెళ్లిపోయారని విమర్శించారు. ఇవాళ(ఆదివారం జులై 27) వరంగల్‌లో

## ఏనుగుల దాడిలో రైతు మృతి పట్ల పవన్ కల్యాణ్ విచారం



- పరిహారం చెల్లించాలని అధికారులకు సూచన
- తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో జనావాసాల్లో ఏనుగుల దాడులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ అటవీశాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఏనుగులు సంచరించే మార్గాలపై పర్యవేక్షణ ఉంచాలని స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లాలో ఏనుగుల దాడిలో మరో రైతు మరణించిన ఘటన తర్వాత, ఆయన ఈ సమస్యను తీవ్రంగా పరిగణించారు. చిత్తూరు జిల్లాలోని కొత్తూరు గ్రామంలో మిగతా..2లో

## గతంలో జరిగిన తప్పులు సరిదిద్దేందుకు

# సింగపూర్ వచ్చా

- సింగపూర్‌లో తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమం
- "సింగపూర్‌లో వేలాది తెలుగు ప్రజలు ఉండేందుకు నాటి ఆలోచనలే కారణం.
- సమావేశంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- తొలుత మా తెలుగుతల్లి గీతంతో డయాస్పోరాను నిర్వాహకులు ప్రారంభించారు.
- దేశ ఆర్థిక వ్యవస్థకు దశ, దిశ, రూపకల్పన చేసిన వ్యక్తి పీవీ అని పేర్కొన్నారు.




అమరావతి : సింగపూర్‌లో తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ భేటీకి మలేషియా, థాయ్‌లాండ్, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా నుంచి తెలుగు ప్రజలు హాజరయ్యారు. తొలుత మా తెలుగుతల్లి గీతంతో డయాస్పోరాను నిర్వాహకులు ప్రారంభించారు. ఈ సమావేశంలో మంత్రులు నారాయణ, టీజీ భరత్, తదితరులు పాల్గొన్నారు. సింగపూర్ ప్రజల ఉత్సాహం రాష్ట్రాభివృద్ధికి దోహదం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. టీడీపీ హయాంలోనే మూడేళ్లలో 300 ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటైనట్లు చంద్రబాబు గుర్తుచేశారు. పెద్దఎత్తున ఇంజినీరింగ్ కాలేజీల ఏర్పాటుపై చాలా మంది విమర్శించారని తెలిపారు. 1991లో పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని చెప్పారు.

## చంద్రబాబుపై ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విశ్వసనీయతే ఆంధ్రప్రదేశ్‌కు అతిపెద్ద పెట్టుబడి



- సింగపూర్ లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు, లోకేశ్
- తెలుగు డయాస్పోరాతో లోకేశ్ సమావేశం
- ఎన్ఆర్ఐలే రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లు అంటూ వ్యాఖ్యలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐలు) కీలక పాత్ర పోషించాలని, వారే రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మిగతా..2లో

## శత్రువులకు భారత్ సేఫ్ కాదని

# ఆపరేషన్ సిందూర్ నిరూపించింది

- చోళుల కాలం నాటి శివాలయాన్ని సందర్శించిన ప్రధాని మోదీ
- చోళ శైవం, వాస్తుశిల్పంపై ఎగ్జిబిషన్ సందర్శన
- 'భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకునే శత్రువులకు, ఉగ్రవాదులకు ఇక ఇది ఏమాత్రం స్వర్గధామం కాదని




ఢిల్లీ: భారతదేశం- తన సార్వభౌమాధికారంపై దాడి జరిగితే, ఎలా స్పందిస్తుందో ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి చూపించిందని ప్రధాని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్? దేశవ్యాప్తంగా కొత్త ఆత్మవిశ్వాసాన్ని సృష్టించిందని, దీని ద్వారా భారత్ బలం ప్రపంచానికి తెలిసిందని ఆయన అన్నారు. 'భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకునే శత్రువులకు, ఉగ్రవాదులకు ఇక ఇది ఏమాత్రం స్వర్గధామం కాదని ఆపరేషన్ సిందూర్ నిరూపించింది. నేను హెలీప్యాడ్ నుంచి అక్కడకు వచ్చినప్పుడు, 3-4 కి.మీ దూరం అకస్మాత్తుగా రోడ్?షోగా మారింది. అందరూ ఆపరేషన్ సిందూర్?ను ప్రశంసిస్తున్నారు'

## కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు - రూ.4,500 కోట్లతో తొలి దశ పనులు




- కడప జిల్లా సున్నపురాళ్లపల్లెలో స్టీల్‌ప్లాంట్ స్థాపనకు ప్రభుత్వం చర్యలు
- స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుపై జేఎస్‌డబ్ల్యూ ప్రతిపాదనలకు ఆమోదం

కడప: వైఎస్సార్ కడప జిల్లా సున్నపురాళ్లపల్లెలో స్టీల్‌ప్లాంట్ స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్లాంట్ ఏర్పాటుపై జేఎస్‌డబ్ల్యూ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. దీంతో రూ.4,500 కోట్ల పెట్టుబడితో

## తమిళనాడు సీఎం స్టాలిన్ నివాసానికి

# బాంబు బెదిరింపు

- ఈ ఉదయం పోలీస్ కంట్రోల్ రూంకు ఫోన్ కాల్
- సీఎం నివాసంలో బాంబు పెట్టామన్న అజ్ఞాత వ్యక్తి
- భారీ ఎత్తున తనిఖీలు చేసిన పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్
- ఏమీ లేదని తేల్చడంతో అందరూ ఊపిరి పీల్చుకున్న వైనం
- బెదిరింపు కాల్ పై దర్యాప్తు



తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు రావడంతో రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేగింది. అయితే, విస్తృత తనిఖీల అనంతరం ఇది తప్పుడు బెదిరింపు అని తేలింది. ముఖ్యమంత్రి నివాసంపై దాడికి బెదిరించిన గుర్తు తెలియని వ్యక్తి కోసం పోలీసులు ముమ్మర గాలింపు చేపట్టారు. ఆదివారం ఉదయం చెన్నైలోని పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఒక అజ్ఞాత వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. కాల్ చేసిన వ్యక్తి చెన్నైలోని అల్వార్‌పేటలో ఉన్న ముఖ్యమంత్రి స్టాలిన్ నివాసంలో బాంబు పెట్టినట్లు తెలిపాడు. ఈ సమాచారం అందిన వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. మిగతా..2లో

# సంపాదకీయం

## మీ చేతుల్లోనే ఉంది మిలార్డ్స్

ఇంతకూ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆస్తికుడా? నాస్తికుడా? మాటకు ముందూ వెనుకా ఆ దేవుడు కరుణిస్తే అని ఆయన అంటూ ఉంటారు. 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 23 సీట్లకే పరిమితమై, తనకు 151 సీట్లు వచ్చినప్పుడు ‘ఆ దేవుడి స్క్రిప్ట్ ఎంత గొప్పగా ఉందో’ అని పొంగిపోయారు. 2024 ఎన్నికల్లో తన పార్టీ 11 సీట్లకే పరిమితమైనప్పుడు మాత్రం దేవుణ్ని తలుచుకోలేదు. అన్నిటికీ దేవుడు ఉన్నాడని ఆయన చెబుతుంటారు. దీన్నిబట్టి ఆయనకు దైవభక్తి ఎక్కువ అని ఎవరైనా నమ్మాల్సిందే. పదహారణాల క్రైస్తవుడిగా ప్రతి రోజూ ఆయన ప్రేయర్లు చేస్తుంటారు. తనకు ఆ ప్రభువే అండగా ఉన్నాడని నమ్మకంగా చెబుతుంటారు. క్రైస్తవ మతాన్ని మనసా వాచా కర్మణా ఆచరించేవారు బైబిల్ సూక్తులను ఆచరించాలి. దైవభక్తి ఉన్నవారికి సహజంగానే పాపభీతి ఉంటుంది. అన్నట్టు ఆ మధ్య ఎవరో తమ బిడ్డకు పేరు పెట్టమని కోరగా ‘దేవుడు’ అని జగన్‌రెడ్డి నామకరణం చేశారు. ఆడపిల్లకు దేవుడు అనే పేరు ఎలా నప్పుతుందో తెలియదు. మొత్తానికి ఆయనను ఆస్తికుడిగానే పరిగణించాలి. అయితే ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గానీ, ఆ తర్వాత అధికారం కోల్పోయినప్పుడు గానీ ఆయన చేష్టలను పరిశీలిస్తే జగన్‌రెడ్డిలో ఏ కోశానా పాపభీతి లేదని స్పష్టమవుతుంది. దేవుడి కంటే డబ్బే తనకు ముఖ్యమని అధికారంలో ఉన్నప్పుడు ఆయన తీసుకున్న నిర్ణయాలను బట్టి ఎవరైనా భావించడంలో తప్పు లేదు. జగన్ హయాంలో అమలు చేసిన మద్యం విధానమే ఇందుకు నిదర్శనం. మద్యం వ్యవహారంలో భారీ కుంభకోణం జరిగిందని కూటమి ప్రభుత్వం ఎప్పటి నుంచో చెబుతోంది. దీనిపై ఏర్పాటు చేసిన సిట్ విచారణలో దిగ్భ్రాంతికర విషయాలు వెలుగు చూస్తున్నాయి. అయితే అవన్నీ భేతాళ కథలుగా జగన్ అండ్ కో కొట్టిపడేస్తున్నారు. మద్యం వ్యవహారంలో సిట్ అధికారులు చెబుతున్నట్టుగా 3,600 కోట్ల రూపాయల అవినీతి జరిగిందా? లేదా? అన్నది న్యాయ సమీక్షలోనే తేలుతుంది. అయితే ధన దాహంతో జగన్‌రెడ్డి ప్రవేశపెట్టిన మద్యం విధానమే అసలు సమస్య. ఉమ్మడి రాష్ట్రంలో గానీ, రాష్ట్రం విడిపోయిన తర్వాత గానీ నాణ్యమైన మద్యాన్ని మాత్రమే ఆయా ప్రభుత్వాలు సరఫరా చేసేవి. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా పేరున్న బ్రాండ్లనే కొనుగోలు చేయించారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత మాత్రమే విషతుల్యమైన నాసిరకం మద్యాన్ని మార్కెట్‌లోకి ప్రవేశపెట్టారు. ఈ మద్యం తాగడం వల్ల పలువురు మరణించగా, ఎన్నో వేల మందికి కిడ్నీలు పాడైపోయాయి. ఇప్పుడు వారంతా జీవచ్ఛవాలుగా బతుకుతున్నారు. కమీషన్ల కక్కుర్తితో ఇంతటి మహా పాతకానికి ఒడిగట్టిన జగన్‌రెడ్డిలో దైవభక్తి ఉంది, పాపభీతి ఉంది అని ఎలా నమ్మడం? పాపభీతి ఉన్నవారు ఎవరూ ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి కాసుల కోసం కక్కుర్తి పడరు. నిజానికి మద్యం వ్యాపారం చేసిన వారెవరూ బాగుపడలేదు. మందు బాబుల ఇళ్లలోని ఆడవాళ్ల శాపనార్థాలు తగిలి వారి కుటుంబాలు చితికిపోయాయి. విజయ్ మాల్యా వంటి వారికి ఎలాంటి దుస్థితి దాపురించిందో చూస్తున్నాం. అలాంటిది నాసిరకం మద్యం సరఫరా చేసిన వారికి మహిళల ఉసురు తగలకుండా ఉంటుందా? నిజంగా దైవభక్తి ఉన్నవాళ్లు ఇలాంటి నీచానికి ఒడిగట్టరు. ప్రభుత్వం చెబుతున్న లిక్కర్ కుంభకోణం అంతా బోగస్ అని, గత ప్రభుత్వంలో లిక్కర్ అమ్మకాలు తగ్గి ప్రభుత్వ ఆదాయం పెరిగిందని, అలాంటప్పుడు అవినీతికి ఆస్కారం ఎక్కడ ఉంటుందని జగన్ అండ్ కో ప్రశ్నిస్తున్నారు. అయితే అలా ఎలా జరిగిందో మాత్రం వారు వివరించడం లేదు. గత ప్రభుత్వాలు నాణ్యమైన మద్యం సరఫరా చేయడం వల్ల అమ్మకాలు అధికంగా కనిపించినా లాభాలు అందుకు తగ్గట్టుగా ఉండేవి కావు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత నాసిరకం మద్యాన్ని అధిక మార్జిన్‌తో అమ్మేవారు. దీంతో అమ్మకాలు తగ్గినట్టుగా, ప్రభుత్వ ఆదాయం పెరిగినట్టుగా కనిపించేది. ఈ లాజిక్‌ను కనిపెట్టే జగన్ అండ్ కో తమకు అనుకూలమైన పాయింట్లతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం అమ్మకాలు పెరిగాయన్నది వాస్తవం. అయితే ఇందుకు ప్రజలు విపరీతంగా తాగేయడమో, మరొకటో కారణం కాదు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాగానే మార్కెట్‌లోకి నాణ్యమైన బ్రాండ్స్‌ను ప్రవేశపెట్టింది. దీనివల్ల ఆదాయం సహజంగానే పెరుగుతుంది. ఎందుకంటే వాటి ధర ఎక్కువగా ఉంటుంది. జగన్ జమానాలో కమ్మని బీరు కూడా ఆంధ్రప్రదేశ్‌లో లభ్యం కావడం లేదని ఎంతో మంది వ్యాఖ్యానించడం తెలిసిందే. పది రూపాయల విలువ కూడా చేయని క్వార్టర్ బాటిల్‌ను జగన్ హయాంలో వంద రూపాయలకు అమ్మారని చెబుతారు. ఆయన అధికారంలోకి వచ్చిన రెండు మూడు నెలల్లోనే అంతకుముందు నుంచి ఉన్న డిస్టిలరీలను ఇప్పుడు లిక్కర్ కుంభకోణంలో అరెస్టయి జైల్లో ఉన్న కొందరు హస్తగతం చేసుకున్నారు. సదరు డిస్టిలరీలలో నాసిరకం మద్యం తయారుచేసి ప్రభుత్వానికి సరఫరా చేశారు. ఈ క్రమంలో జగన్ అండ్ కో నిర్ణయించిన మొత్తాన్ని ఆయన సూచించిన వారికి ముట్టజెప్పేవారు. ఉదాహరణకు, తిలక్‌నగర్ ఇండస్ట్రీస్ అనే కంపెనీ మద్యం వ్యాపారంలో రెండు మూడు తరాలుగా ఉంది. అన్ని రాష్ట్రాలు ఆ కంపెనీ నుంచి అంతో ఇంతో మద్యం కొనుగోలు చేసేవి. అలాంటి కంపెనీ నుంచి మద్యం కొనుగోలు చేయడానికి జగన్ ప్రభుత్వం నిరాకరించింది. దీంతో విధిలేని పరిస్థితుల్లో జగన్‌రెడ్డి విధించిన షరతులకు తిలక్‌నగర్ ఇండస్ట్రీస్ తలవొంచక తప్పలేదు. అంగీకరించిన విధంగా చెల్లించాల్సిన ముడుపులను పది గ్రాముల బంగారు నాణేల రూపంలో కావాలని కోరడం వల్లనే ఆ కంపెనీ వాళ్లు పద్మావతి జ్యువెలరీస్ నుంచి 200 కోట్ల రూపాయల విలువైన బంగారం కొనుగోలు చేసి అప్పగించారు. ఇలా బంగారం కొనుగోలు చేసిన ఉదంతాలు

# అరకోటి మంది ఓటర్లెక్కడ?

బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా నవీకరణ సుప్రీంకోర్టులో విచారణ దశలోనే వున్నా, పార్లమెంటులో అలజడి రేగుతున్నాఆ ప్రక్రియ తన దోవన తాను ముందుకెళ్తున్నది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ గురువారం ఆ వ్యవహారం గురించి వెల్లడించిన వివరాల ప్రకారం, లక్షమందికి పైగా ఓటర్ల ఆచూకీ లేదు. 21.6 లక్షల మంది మరణించారు. మరో 31.5 లక్షల మంది శాశ్వతంగా వేరే చోటుకు వలసపోయారు. పోలింగ్ కేంద్రం స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) అడుగుతున్నా, మరో ఏడు లక్షల మంది ఇంతవరకూ తమ పత్రాలు దాఖలు చేయలేదు. తాము ఫలానా చోట ఉంటు న్నామని రుజువులు చూపక పోయినా, బతికే ఉన్నామని చెప్పకపోయినా లేదా తగిన పత్రాలుఅందజేయక పోయినా ఈ 61 లక్షల మంది ఓటర్లు జాబితా నుంచి శాశ్వతంగా కనుమరుగవుతారు. రాష్ట్ర ఓటర్లలో వీరు 7.7 శాతం. శుక్రవారం సాయంత్రంతో వీరందరికీ గడువు ముగిసిపోయింది. సవరించిన ఓటర్ల జాబితా ఆగస్టు 1న విడుదలవుతుంది. అయితే సెప్టెంబర్ 1లోగా ఎవరైనా జాబితాలో తమ పేరు లేదని ఫిర్యాదు చేస్తే పరిశీలించి, తగిన పత్రాలున్న పక్షంలో వారిని చేర్చి తుది జాబితా విడుదల చేస్తారు. నకిలీ లేదా విదేశీయులుగా గుర్తించిన వారిని తొలగించటం కోసం ప్రారంభించిన ఈ ప్రక్రియ దేశ చరిత్రలోనే మొట్టమొదటిది. ‘పరిశుద్ధమైన’ ఓటర్ల జాబితా రూప కల్పనే తమ లక్ష్యమని జ్ఞానేశ్ చెబుతున్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ స్వచ్ఛతా కార్యక్రమాన్ని స్వాగతించాల్సిందే. ఎందుకంటే ప్రజాస్వామ్య వ్యవస్థ సక్రమంగా నడవాలంటే మెజారిటీ ఆమోదం పొందిన ప్రభుత్వాలు ఏర్పడాలి. ప్రజల ఆదరణ ఉన్నవారే పాలకులు కావాలి. నకిలీ ఓటర్లు లేదా ఈ దేశ పౌరులు కానివారు ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే స్థితి ఉంటే ఆ ఎన్నికలే ప్రహసన ప్రాయమవుతాయి. ఎన్నికలు సజావుగా పూర్తవుతున్నాయన్న భావన వల్లే ఫలితాలు వెలువడ్డాక అధికార మార్పిడి శాంతియుతంగా పూర్తవుతోంది. గత దశాబ్దాలతో పోలిస్తే ఎన్నికల హింస గణనీయంగా తగ్గింది. ఇలాంటి కారణాల వల్లే విదేశాల ఎన్నికలకు మన ఈసీ అధికారులు పరిశీలకులుగా వెళు తున్నారు. వారు సూచిస్తున్న మార్పులకు ఎంతో విలువ ఉంటున్నది. కానీ గత ఏడాది, రెండేళ్లుగా ఈసీ వ్యవహార శైలిపై విమర్శలూ, ఆరోపణలూ వెల్లువెత్తు తున్నాయి. వాటిపై అసలే స్పందించకపోవటం లేదా మరిన్ని సందేహాలు కలిగే రీతిలో జవాబీ యటం రాజకీయ పక్షాలకు ఆశ్చర్యం కలిగిస్తోంది. బిహార్ ఎన్నికల జాబితా సంగతే తీసుకుంటే సుప్రీంకోర్టు సూచించిన ఆధార్, రేషన్ కార్డు వగైరాలు పరిశీలనకు పనికి రావని అది ఎందుకు తిరస్కరించిందో అంతుపట్టదు. ఆధార్‌ను ప్రారంభించినప్పుడు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ కార్డే ఇకపై సర్వస్వమని, దాని ఆధారంగానే పథకాల వర్తింపు అయినా, పౌరుల గుర్తింపయినాఉంటుందన్నారు. కానీ జరుగుతున్నది అందుకు విరుద్ధం. మరి విశ్వసనీయత లేని ఆధార్‌ను అన్నిటికీ అనుసంధానం చేయటం ఎందుకు? ఇప్పటికీ ఆ కార్డు సంపాదించటానికి సాధారణ పౌరులు తలకిందులవుతున్నారు. పుట్టిన చోటే నవజాత శిశువులకు ఆధార్ అందేలా తాజాగా కేంద్రం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అటువంటి కార్డు ఓటరు గుర్తింపునకు పనికిరాదని ఈసీ ఎలా చెబుతుందో అర్థంకాని విషయం. పౌరుల్ని గుర్తించటమనే ప్రక్రియ అన్యులకు అసాధ్యమని, కేవలం తామే సమర్థులమని ఆ సంస్థ చెప్పదల్చుకుంటే దాన్నెవరూ అంగీకరించరు. ఎన్నికల విశ్వసనీయతపై సందేహాలు తలెత్తటంపై ఆంధ్రప్రదేశ్ మొదలుకొని మహారాష్ట్ర, హరియాణాల వరకూ ఎన్ని ఉదాహరణలైనా చూపొచ్చు. ఏపీ సంగతే తీసుకుంటే... అక్కడ ఓటింగ్‌కు గడువు ముగిసి కేవలం ప్రాంగణంలో ఉన్న వారితో పోలింగ్ పూర్తి చేయటానికి అర్ధరాత్రి వరకూ సమయం పట్టింది. అలా వేచివున్నవారి సంఖ్య ఏకంగా 51 లక్షలు! ఇది నమ్మేలా ఉందా? ఇక పోలింగ్ శాతంపై మొదటి, చివరి ఈసీ ప్రకటనల్లోని అంకెల మధ్య 12.5 శాతం తేడావచ్చింది. ఇది గతంలో ఎప్పుడూ ఒక శాతం మించిలేదు. ఇందువల్ల సగటున ఒక్కో అసెంబ్లీ స్థానంలో అదనంగా 28,000 ఓట్లు, లోక్‌సభ స్థానంలో 1.96 లక్షల ఓట్లు అమాంతం పెరిగి పోయాయి. తటస్థ సంస్థల లెక్కల ప్రకారం ఇది 87 అసెంబ్లీ స్థానాల గెలుపోటముల్ని తారుమారు చేసింది! వేరే రాష్ట్రాల్లోనూ ఇలాంటి ధోరణే కనబడిందని అక్కడి విపక్షాలు భగ్గుమంటున్నాయి. ఈ సందేహాలకు సక్రమమైన జవాబు చెబితే బిహార్‌లో చేపట్టిన ‘సర్’పై పెద్దగా అభ్యంతరాలు వచ్చేవి కాదేమో! కానీ ఆ సంస్థ తనకు తోచినప్పుడు మాట్లాడటం తప్ప జవాబుదారీతనాన్నీ, బాధ్యతాయుత వర్తననూ కనబరచటం లేదు. సందేహాలు పటాపంచలు చేద్దామన్న పట్టుదలను ప్రదర్శించటం లేదు. ఈసీ న్యాయబద్ధంగానే వ్యవహరిస్తున్నాననుకోవచ్చు. కానీ అలా అందరూ అనుకునేలా తన వ్యవహార శైలి వుండాలి. ప్రజాస్వామ్యంలో ఏ వ్యవస్థకైనా ఇది తప్పనిసరి. అందునా ప్రభుత్వాల తలరాతలను మార్చే కీలకమైన వ్యవస్థగా ఉన్న ఈసీకి ఇది మరింత ప్రాణప్రదం. దేశంలో ఉత్తరప్రదేశ్, బిహార్‌ల నుంచి వలసలు ఎక్కువుంటాయి. అలాంటిచోటఇంత తక్కువ వ్యవధిలో ఎక్కడెక్కడినుంచో పనులు మానుకుని వచ్చి ఓటర్లుగా నమోదు చేసు కోవటానికి అవసరమైన పత్రాలు సేకరించి సమర్పించటం బడుగు జీవులకు సాధ్యమేనా? అందుకే సర్వోన్నత న్యాయస్థానం సూచించిన ఇతర ప్రత్యామ్నాయాల గురించి కూడా ఈసీ పరిశీలించాలి. ఈ మాదిరి సవరణకు దేశవ్యాప్త ఆదరణ లభించాలంటే ఇది తప్పనిసరి.

# రెండు కోహినూర్ కథలు!



నలభై యాభయ్యేళ్ల కిందటి దాకా తెలుగు నాటకరంగం బతికే ఉండేది. సినిమా, టీవీలు దాన్ని పూర్తిగా మింగేయకముందు నాటి సంగతి. 1970లలో సాంఘిక ఇతివృత్తంతో కూడిన నాట కాలు, నాటికలను విరివిగా ప్రదర్శించేవాళ్లు. ఆ రోజుల్లో వచ్చిన ఒక నాటిక పేరు ‘కోహినూర్ కావాలి’. రాజకీయాలపై అదొక సెటైర్. ఒక రాజకీయ నిరుద్యోగి తన గుర్తింపు కోసం చేసే ప్రయత్నం. కథ సరిగ్గా గుర్తులేదు కానీ, సింగిల్ లైన్‌లో దాని సారాంశాన్ని చెప్పొచ్చు. సదరు నిరుద్యోగి బాగా ఆలోచించి లండన్‌లో ఉన్న కోహినూర్ వజ్రాన్ని తీసుకురావాలని విద్యార్థులను రెచ్చగొట్టి ఉద్యమం చేస్తాడు. కోహినూర్ రాదు కానీ, ఆ నిరుద్యోగి కోరిక మాత్రం తీరుతుంది. విద్యార్థులు పావులుగా మిగిలిపోతారు. ఇప్పుడున్న మన రాజకీయ నాయకులకు ఇటువంటి సెటైర్లను పేల్చకుండా రోజులు గడవని పరిస్థితి ఏర్పడింది. ఏపీలోని మన అగ్ర నాయకులు ఈ వారం తాజాగా పేల్చిన ఓ రెండు సెటైర్లను ఒకసారి పరిశీలిద్దాం. ముందుగా సీనియర్ మోస్ట్ నాయకుడైన చంద్రబాబు వంతు. ఆయన తనకు ప్రీతిపాత్రమైన సింగపూర్ యాత్రకు శనివారం బయల్దేరారు. అమరావతి స్టార్టప్ ఏరియా డెవలప్‌మెంట్ కోసం మరోసారి సింగపూర్‌ను ఒప్పించడం ఆయన ఉద్దేశం. తప్పేమీ లేదు. పట్టు వదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్లాడనుకోవచ్చు. కానీ, ఆయనకో డౌటు కూడా ఉన్నది. ఈసారి సింగపూర్ వాళ్లు ఒప్పుకుంటారో లేదోననే గుంజాటన వ్యక్తం చేశారు. కుదరక పోతే, “... అద్దంకి వెళ్లనూ వెళ్లాడు, రానూ వచ్చాడనే” సామెత మనకు ఉండనే ఉన్నది. సింగపూర్ స్పందనపై ఆయన అనుమానానికి చెప్పిన కారణమే ఒక పెద్ద బుకాయింపు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కుదిరిన స్టార్టప్ ఏరియా ఒప్పందాన్ని జగన్ సర్కార్ రద్దు చేయడమే గాక వారిని వేధించడం వల్లనే వెనకాడు తున్నారని చంద్రబాబు చెప్పారు. కానీ అసలు సంగతి దాచేస్తే దాగేది కాదు. అప్పటి స్టార్టప్ ఏరియా ఒప్పందంలో సింగపూర్ తరఫున మంత్రి ఈశ్వరన్ కీలక భూమిక పోషించారు. ఆయనతో చంద్రబాబుకు చిరకాల స్నేహముందనేది బహిరంగ రహస్యం. అవినీతి ఆరోపణలపై ఈశ్వరన్‌ను మంత్రివర్గం నుంచి తొలగించడమే గాకుండా సింగపూర్ ప్రభుత్వం ఆయనను జైలుకు కూడా పంపించింది. ఈమధ్యనే ఆయన విడుదలయ్యారు. అమరావతి స్టార్టప్ ఏరియా ప్రాజెక్టులో భాగస్వామ్యం పట్ల సింగపూర్‌కు అభ్యంతరాలు ఏమైనా ఉంటే ఈశ్వరన్ పాత్ర కారణంగా ఉండాలి. ముందుగానే మధ్యవర్తుల ద్వారా ఒక అవగాహన కుదరకుండా ఏ ప్రభుత్వాధినేతా విదేశాలకు వెళ్లి బేరం మొదలు పెట్టడు. చేతి నుంచి పైసా పెట్టుబడి పెట్టకుండా కేవలం బ్రాండ్ వాడుకునేందుకు భాగస్వామిగా ఉండి వేలకోట్లు సంపా దించే అవకాశాన్ని సింగపూర్ వాళ్లు కాదనకపోవచ్చు. ఇంతకు ముందు కుదిరిన స్టార్టప్ ఏరియా అభివృద్ధి ఒప్పందాన్ని పరిశీ లిస్తే దాని లోగుట్టు బోధపడుతుంది. ఒకవేళ ముందస్తు అవగాహనంటూ ఏదీ లేకపోతే ఆయన పర్యటన అసలు కారణం ఇంకేదైనా ఉండవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాధినేత కనుక సింగపూర్ ప్రభుత్వ పెద్దలతో మర్యాద పూర్వక భేటీలు జరగవచ్చు. జగన్ నిర్వాకం కారణంగా భాగస్వామ్యానికి వాళ్లు ఒప్పు కోలేదని వచ్చిన తర్వాత బురద చల్లవచ్చు. ముందస్తు అవగా హన ప్రకారమే ఒప్పందం కుదిరితే చంద్రబాబు వెళ్లాడు గనుక వాళ్లు దిగొచ్చారని, సింగపూర్ బ్రాండ్ మనకు కోహినూర్ డైమండ్ కంటే విలువైనదని భాజా మోగించుకోవచ్చు. ఇలా ఉభయతారకంగా ఉండాలనే జగన్‌పై ఓ కామెంట్ విసిరి ఆయన సింగపూర్ వెళ్ళారు. గతంలో కుదిరిన స్టార్టప్ ఒప్పందం ఒక దోపిడీ పథకమని దాన్ని పరిశీలిస్తే ఎవరికైనా అర్థమవుతుంది. రాజధాని ప్రాంతం కోర్ ఏరియాలో 1,691 ఎకరాల భూమిని సింగపూర్ కంపెనీల కన్సార్టియానికి అప్పగించారు. వారితో నామమాత్రపు భాగ స్వామిగా కేపిటల్ సిటీ డెవలప్‌మెంట్ కంపెనీ (సీసీడీఎంసీ) ఉంటుంది. ఈ భాగస్వాములతో కలిసి ‘అమరావతి





డెవలప్ మెంట్ పార్ట్‌నర్స్’ పేరుతో వ్యవహారం నడుపుతారు. ఈ భూమిలో 250 ఎకరాలు ఉచితంగా సింగపూర్ కన్సార్టియానికి బహుమతిగా లభిస్తుంది. ఇక మిగిలిన 1,070 ఎకరాలను అభివృద్ధి చేసి అంతర్జాతీయ స్థాయి మార్కెటింగ్‌తో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడమే కన్సార్టియం పని. అభివృద్ధి చేయడానికయ్యే 5,500 కోట్ల రూపాయల ఖర్చును కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. స్నేహితుడైన ఈశ్వరన్ నేతృత్వంలో వచ్చిన సింగపూర్ కన్సార్టియానికి ఇలా దోచిపెట్టే ఒప్పందాన్ని స్కామ్ అనకుండా ఉండగలమా? గతంలో కూడా సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందమని ప్రచారం చేశారు కానీ, జరిగింది మాత్రం కంపెనీలతోనే! ఇప్పుడేం జరుగుతుందో చూడాలి.

ఇక రెండో కోహినూర్ కథలో నిజంగానే కోహినూర్ డైమండ్ వృత్తాంతం ఇమిడి ఉన్నది. ఇది ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు సంబంధించిన వ్యవహారం. ప్రాథమికంగా పవన్ కల్యాణ్ సినిమా నటుడు. కేవలం నటుడు అంటే సరిపోదు. పుష్కలంగా అభిమానగణం ఉన్న పాపులర్ హీరో. ఆయన కొత్త సినిమా హరిహర వీరమల్లు మొన్ననే విడుదలైంది. విడుదలతోపాటు వివాదాలను కూడా మోసుకొచ్చింది. రాజకీయ పదవుల్లో ఉన్నవాళ్లు సినిమాల్లో నటించకూడదన్న నియమం ఏమీ లేదు కాబట్టి ఆయన నటించడం మీద పేచీ ఏమీ లేదు. కాకపోతే ఉన్నతమైన ప్రభుత్వ బాధ్యతలో ఉన్న వ్యక్తి కనుక తను నటిస్తున్న సినిమా ఇతివృత్తం విషయంలోనూ, ఆ సినిమా విడుదలకు సంబంధించిన ఇతరత్రా విషయాల్లోనూ ఆదర్శంగా ఉంటారని ఎవరైనా ఆశిస్తారు. విడుదలైన తొలి వారం పది రోజుల్లో టికెట్ రేట్లు పెంచుకునే విషయంపై గత కొంతకాలంగా రెండు రాష్ట్రాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఈ అంశంపై ఫిలిం ఛాంబర్ ద్వారా మాత్రమే ఏ సినిమా నిర్మాతైనా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని, తన సినిమాలకైనా ఇది వర్తిస్తుందని కొద్దికాలం కిందనే పవన్ కల్యాణ్ చెప్పారు. కానీ కేవలం నిర్మాత విజ్ఞప్తి మేరకే టికెట్ రేట్లు పెంచుకునే అవకాశం కల్పిస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. ఇంత చిన్న విషయంపై కూడా పవన్ తన మాట మీద నిలబడలేకపోయారు. విడుదలకు ముందురోజు హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన కొన్ని విషయాలు చెప్పారు. మొఘల్ కాలంలో జరిగిన అక్రమాల గురించి మన చరిత్రలో చెప్పలేదనీ, విజయనగర సామ్రాజ్యం గొప్పతనం గురించి కూడా చెప్పలేదనీ ఆయన ఆరోపించారు. ఇది పూర్తిగా సత్యదూరం. విజయనగర సామ్రాజ్య కాలాన్ని స్వర్ణయుగంతో పోలుస్తూ కావల్సినన్ని చరిత్ర వ్యాఖ్యానాలు అందుబాటులో ఉన్నాయి. కృష్ణదేవరాయల దండయాత్రల గురించీ, ఆయన కళా సాహితీ రంగాల పోషణ గురించీ, సాహితీ సమరాంగణాన చక్రవర్తిగా ఆయన వాసికెక్కడం గురించీ బోలెడన్ని కథలూ, గాథలూ వ్యాప్తిలో ఉన్నాయి. ఈ అంశాలన్నీ చరిత్ర పాఠాల్లో కూడా ఉన్నాయి. విజయనగర వీధుల్లో రతనాలను రాశులుగా పోసి అమ్మేవారని కూడా చదువుకున్నాము. అశోకుడు చెట్లు నాటించెను, బాటలు వేయించెను, బావులు తవ్వించెను అనే పాఠం చదవకుండా ఎవరైనా ప్రాథమిక విద్యను పూర్తి చేస్తారా? ఔరంగజేబు సింహాసనాన్ని అధిష్ఠించడం కోసం తనకంటే పెద్ద వాడైన దారా షికోను హత్య చేయించాడని, తండ్రిని చెరసాలలో పెట్టించాడనే అంశాలు కూడా మన చరిత్రలో లేవని పవన్ ఆరోపణ. అది కూడా నిజం కాదు. ఆ సాహిత్యం పుష్కలంగా అందుబాటులో ఉన్నది. కోహినూర్ వజ్రానికి చరిత్రలో ఒక ప్రత్యేక స్థానమున్నది. దానిది అంతర్జాతీయ ఖ్యాతి. కృష్ణా తీరంలో లభించిందని ప్రతీతి. అక్కడినుంచి కాకతీయల రాజధాని ఓరుగల్లుకు, అల్లా వుద్దీన్ ఖిల్జీ ద్వారా ఢిల్లీకి, నాదిర్‌షా ద్వారా పర్షియాకు, మహా రాజా రంజిత్‌సింగ్ వశమై లాహోర్‌కు, అక్కడి నుంచి బ్రిటిష్ వారితో లండన్‌కు ప్రయాణం చేసిన వజ్ర రాజం. ఆరొందల సంవత్సరాల ట్రావెలాగ్ కోహినూర్‌ది. అట్లాగే ఔరంగజేబు. 17వ శతాబ్దంలో భారతదేశాన్ని శాసించిన మొఘల్ చక్రవర్తి. ఈ చారిత్రక అంశాల మధ్య వీరమల్లు అనే కల్పిత పాత్రను ప్రవేశపెట్టి ఈ సినిమా తీశారట! ఈ కల్పిత వీరమల్లు ఔరంగజేబుతో పోరాడి గోల్కొండకు వజ్రాన్ని ఎలా తీసుకువస్తాడ నేది సినిమా కథగా చెబుతున్నారు. చారిత్రకాంశాలతో ఫాంట సీలు తీయొద్దని ఎవరూ చెప్పలేరు. సృజనాత్మక కళలపై ఆంక్షలు పెట్టడం, లక్ష్మణ రేఖలు గీయడం కూడా వాంఛనీయం కాదు. కాకపోతే ఫాంటసీ పేరుతో చరిత్రను వక్రీకరించడాన్ని, ఆ వక్రీకరణ ద్వారా సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టాలని ఉద్దేశించడాన్ని మాత్రం సహించలేము. తనది సనాతన ధర్మ పథమని ఈమధ్యనే పవన్ కల్యాణ్ ప్రకటించుకున్న విషయం విదితమే. తన ధర్మపథ ప్రచారానికి తద్వారా తన రాజకీయ భవిష్యత్ ఉన్నతికి దోహదపడే ప్రచార చిత్రంగా దీన్ని ఉపయోగించుకోవాలని ఆయన భావించి ఉండ వచ్చు. ఈ కారణంగా కొంత భాగాన్ని డైరెక్ట్ చేసిన క్రిష్ అర్ధంతరంగా తప్పుకున్నారనే ప్రచారం కూడా ఉన్నది. అదెంతవరకు వాస్తవమో తెలియదు. ప్రచార చిత్రంగా వాడుకున్నా ఫరవా లేదు. కానీ, మొఘల్ చక్రవర్తుల కాలంలో అన్నీ అక్రమాలు, అకృత్యాలే జరిగాయా? ఇంకే గొప్పతనం లేదా?... వివిధ చారిత్రక దశల్లో ఆర్థిక వ్యవస్థల తీరుతెన్నులపై అధ్యయనం చేసిన నిపుణుల సమాచారం ప్రకారం క్రీస్తుశకం 16, 17 శతాబ్దాల్లో భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ జీడీపీలో 25 శాతం వాటాగా ఉన్నది. కొద్ది తేడాతో చైనా తర్వాత రెండో స్థానం. భారత ఉపఖండంలో విశాల భూభాగాన్ని ఐక్యం చేసి శాంతి, సుస్థిరతలను సాధించినందు వలన అక్బర్ చక్రవర్తి కాలంలో వ్యవసాయం, వస్త్ర పరిశ్రమలు, వాణిజ్యం అభివృద్ధి చెంది, బ్రిటిష్ వలస దోపిడీ మొదలయ్యేంతవరకూ భారత ఆర్థిక వ్యవస్థ బలంగానే ఉన్నది. అశోక చక్రవర్తి కాలంలో జరిగిన సామ్రాజ్య విస్తరణ,శాంతి %-% సుస్థిరత స్థాపనల ఫలితంగా, ఆ కాలంలో విరాజిల్లిన బౌద్ధమతం వెలుగులో వ్యవసాయ వాణిజ్యాలతోపాటు శాస్త్ర సాంకేతిక పరిశోధనల్లో కూడా ముందంజ వేసింది. అనంతర కాలంలో రెండు మూడు శతాబ్దాల పాటు భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ జీడీపీలో 35 శాతం వాటాను సొంతం చేసుకొని ఆర్థిక సూపర్ పవర్‌గా వెలుగొందిందని అంచనా వేశారు. అశోకా ది గ్రేట్, అక్బర్ ది గ్రేట్ అని ఊరికే అనలేదు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన భారత నేత పనివాళ్ల వేళ్లను విరగ్గొట్టిందీ, భారత వ్యవసాయాన్ని ధ్వంసం చేసిందీ, భారతదేశ సంపదను కొల్ల గొట్టి తమ దేశానికి తరలించుకుపోయిందీ బ్రిటిష్‌వాళ్లే కాని, మొఘల్స్ కాదు. బాబర్ సెంట్రల్ ఏసియా నుంచి వచ్చి ఉండ వచ్చు. అనంతర మొఘలులందరూ ఇక్కడే పుట్టారు. ఇక్కడే చనిపోయారు. ఈ దేశ చరిత్ర మీద తాజ్‌మహల్ వంటి సంత కాలను చేశారు. బ్రిటిష్ వలసదారులకు వ్యతిరేకంగా ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి నాయకత్వం వహించింది ఆఖరి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్ కాదా? బ్రిటిష్ వాళ్ళు ఆయన్ను పట్టుకొని బర్మాలో ప్రవాస ఖైదు విధిస్తే, తాను చని పోయాక తన జన్మభూమి భారత్‌లో అంత్యక్రియలు చేయాలని చివరి రోజుల్లో ఆయన కోరుకున్న విషయం చరిత్రే కదా! బాధ్యత గల వ్యక్తులు చారిత్రకాంశాలతో కూడిన సినిమాలు తీసినప్పుడు ఇటువంటి అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసు కోవడం అవసరం.

## మీ పాన్ కార్డును ఉపయోగించి ఎవరైనా లోన్ తీసుకున్నారా? ఇలా తెలుసుకోండి.. సింపుల్ ట్రిక్!




మీ అనుమతి లేకుండా ఎవరైనా మీ పేరు మీద లోన్ లేదా క్రెడిట్ కార్డ్ తీసుకున్నారని మీరు గుర్తిస్తే, మీరు వెంటనే కొన్ని చర్యలు తీసుకోవాలి. మీరు ఈ విషయాన్ని లోన్ ఇచ్చిన ఆర్థిక సంస్థల దృష్టికి తీసుకురావాలి.. ఆధార్, పాన్ పత్రాలను దొంగిలించి దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. పాన్, ఆధార్‌లో మీ పేరుతో బ్యాంక్ ఖాతాను తెరిచి రుణం తీసుకోవడం వంటి వివిధ రకాల మోసాలకు పాల్పడవచ్చు. దీని కారణంగా మీరు ఇబ్బందుల్లో పడవచ్చు. లేదా మీ క్రెడిట్ రేటింగ్‌ను ప్రభావితం చేయవచ్చు. మీకు రుణం అవసరమైనప్పుడు, మీరు దానిని పొందకపోవచ్చు. అందువల్ల పాన్, ఆధార్ పత్రాలను దుర్వినియోగం చేయకుండా జాగ్రత్త వహించడం చాలా ముఖ్యం. అనుమతి లేకుండా ఎవరైనా మీ పాన్‌ను దుర్వినియోగం చేస్తున్నారో లేదో తెలుసుకోవడం ఎలాగో తెలుసుకుందాం.

### మీ క్రెడిట్ రిపోర్ట్‌ను తనిఖీ చేస్తూ ఉండండి..

మీ క్రెడిట్ నివేదికను తనిఖీ చేయడం వలన మీ పాన్ కింద నమోదు చేయబడిన అన్ని ఆర్థిక కార్యకలాపాలు వెల్లడి అవుతాయి. మీ పాన్, మీ పేరుతో తెరిచిన బ్యాంక్ ఖాతాలు, రుణాలు, క్రెడిట్ కార్డులు మొదలైన వాటి గురించి మీకు అన్నింటి గురించి సమాచారం లభిస్తుంది. మీ క్రెడిట్ నివేదికను తనిఖీ చేయడం మర్చిపోవద్దు. భారతదేశంలో నాలుగు ప్రధాన క్రెడిట్ ఏజెన్సీలు ఉన్నాయి. CIBIL, Experian, Equifax, CRIF eT]jáTT Highmark గుర్తింపు పొందిన క్రెడిట్ బ్యూరోలు. భారతదేశంలో %జ×దీ×ూ% అత్యంత విస్తృతంగా ఉపయోగించబడుతున్నప్పటికీ, మీరు పైన పేర్కొన్న నాలుగు నుండి క్రెడిట్ నివేదికను పొందవచ్చు. మీరు ఆ క్రెడిట్ బ్యూరోల అధికారిక వెబ్‌సైట్‌కి వెళ్లి నివేదికను పొందవచ్చు. లేదా PhonePe, Paytm, Google Pay, బ్యాంక్ యాప్‌లు మొదలైన వివిధ ప్లాట్‌ఫామ్‌లలో క్రెడిట్ నివేదికను తనిఖీ చేయవచ్చు. మీ పాన్, మొబైల్ నంబర్ అందించడం ద్వారా మీరు క్రెడిట్ రిపోర్ట్ పొందవచ్చు. మీరు ఒక ఏజెన్సీ నుండి సంవత్సరానికి ఒకసారి ఉచిత రిపోర్ట్ పొందవచ్చు. గమనిక: ఇక్కడ క్రెడిట్ స్కోరు భిన్నంగా ఉంటుంది, క్రెడిట్ నివేదిక భిన్నంగా ఉంటుంది. క్రెడిట్ స్కోరులో 300-900 వరకు స్కోరు మాత్రమే ఉంటుంది. క్రెడిట్ నివేదికలో అన్ని లావాదేవీ వివరాలు ఉంటాయి. మీరు తీసుకున్న రుణాలు, క్రెడిట్ కార్డులు ఏమిటో మీకు తెలుస్తుంది. ఇవి కాకుండా మరేదైనా రుణాలు, క్రెడిట్ కార్డులు రిజిస్టర్ అయ్యాయో లేదో తనిఖీ చేయండి. మీది కాని బ్యాంకు ఖాతాలు ఏమైనా ఉన్నాయా అని తనిఖీ చేయండి. అలాగే, మీ అనుమతి లేకుండా క్రెడిట్ బ్యూరోలకు ఏవైనా విచారణలు జరిగాయో లేదో తనిఖీ చేయండి. వీటిలో ఏవైనా రిజిస్టర్ చేయబడి ఉంటే, మీ పాన్ నంబర్‌ను మరొకరు దుర్వినియోగం చేసే అవకాశం ఉంది.

### మోసగాళ్ళు మీ పేరు మీద రుణం తీసుకుంటే ఏం చేయాలి?

మీ అనుమతి లేకుండా ఎవరైనా మీ పేరు మీద లోన్ లేదా క్రెడిట్ కార్డ్ తీసుకున్నారని మీరు గుర్తిస్తే, మీరు వెంటనే కొన్ని చర్యలు తీసుకోవాలి. మీరు ఈ విషయాన్ని లోన్ ఇచ్చిన ఆర్థిక సంస్థల దృష్టికి తీసుకురావాలి. మీరు ఈ విషయాన్ని క్రెడిట్ బ్యూరోల దృష్టికి కూడా తీసుకురావాలి. మీరు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

## పతంజలి ఫుడ్స్ స్టాక్ రికార్డు సృష్టించబోతోందా?




ఒక నెలలో పతంజలి ఫుడ్స్ వాటా 20 శాతానికి పెరిగింది. గత ఒక వారం గురించి మాట్లాడుకుంటే, కంపెనీ షేర్లు దాదాపు 15 శాతం పెరిగాయి. ప్రస్తుత సంవత్సరంలో కంపెనీ షేర్లు పెట్టుబడిదారులకు సానుకూలంగా ఉన్నాయి. 7 శాతానికి పైగా.. సోమవారం పతంజలి ఫుడ్స్ షేర్లలో స్వల్ప తగ్గుదల కనిపించినప్పటికీ, గత ఒక నెలలో కంపెనీ షేర్లు 20 శాతం పెరిగాయి. ప్రత్యేకత ఏమిటంటే గత వారంలో కంపెనీ షేర్లలో విపరీతమైన పెరుగుదల కనిపించింది. కంపెనీ బోనస్ షేర్లను ఇస్తామని ప్రకటించినప్పటి నుండి కంపెనీ షేర్లు పెరిగాయి. ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే పతంజలి స్టాక్ 52 వారాల రికార్డును సృష్టించగలదా లేదా? ప్రస్తుత షేరు ధర, 52 వారాల రికార్డు గరిష్ట ధర మధ్య కేవలం రూ.70 తేడా మాత్రమే.ద

నిపుణుల అభిప్రాయం ప్రకారం, కంపెనీ త్రైమాసిక ఫలితాలు రాబోతున్నాయి. దీనిలో మెరుగైన గణాంకాలను చూడవచ్చు. ఈ నేపథ్యంలో కంపెనీ షేర్లు పెరగవచ్చు.

### ఒక నెలలో 20% పెరుగుదల:

గత ఒక నెలలో పతంజలి ఫుడ్స్ షేర్లు మంచి పెరుగుదలను చూశాయి. డేటా ప్రకారం, ఒక నెలలో పతంజలి ఫుడ్స్ వాటా 20 శాతానికి పెరిగింది. గత ఒక వారం గురించి మాట్లాడుకుంటే, కంపెనీ షేర్లు దాదాపు 15 శాతం పెరిగాయి. ప్రస్తుత సంవత్సరంలో కంపెనీ షేర్లు పెట్టుబడిదారులకు సానుకూలంగా ఉన్నాయి. 7 శాతానికి పైగా పెరుగుదల కనిపించింది. గత ఒక సంవత్సరంలో కంపెనీ పెట్టుబడిదారులకు దాదాపు 21 శాతం రాబడిని ఇచ్చింది.

### ఆ కంపెనీ కొత్త రికార్డు సృష్టిస్తుందా?

ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే కంపెనీ స్టాక్ కొత్త రికార్డును సృష్టిస్తుందా? ఎందుకంటే పతంజలి ఫుడ్స్ స్టాక్ 52 వారాల గరిష్ట స్థాయికి చాలా దగ్గరగా కనిపిస్తుంది. డేటాను పరిశీలిస్తే, కంపెనీ 52 వారాల గరిష్ట స్థాయి రూ.2,030. కంపెనీ స్టాక్ సెప్టెంబర్ 4, 2024న ఈ సంఖ్యను తాకింది. ప్రస్తుత షేరు ధర రికార్డు గరిష్ట స్థాయికి దాదాపు రూ.70 దూరంలో ఉంది. అంటే 52 వారాల రికార్డును బద్దలు కొట్టడానికి కంపెనీ షేర్లు ఇంకా 5 శాతం పెరగాలి.

## దేశంలో అత్యంత చెత్తగా ఉండే రైళ్ల గురించి మీకు తెలుసా..?




ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రత్యేక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తోంది. రైల్వేలో ఇంత అభివృద్ధి జరుగుతున్నప్పటికీ.. కొన్ని రైళ్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఉన్నాయి. కొన్ని రైళ్లలో ప్రయాణిస్తుంటే ఇలాంటి మురికి రైళ్లు కూడా ఉంటాయా? ఆర్టిసి బస్సుల్లో ఎంత చెత్తవేసినా, ఎంతలా పాడుచేసిన నిమిషాల్లోనే క్లీన్ చేసుకోవచ్చు. కానీ రైళ్లు ఇలాకాదు.. పదుల సంఖ్యలో బోగీలు ఉంటాయి. ఒకేసారి వేల మంది ప్రయాణిస్తుంటారు. ప్రయాణికులలో బాధ్యత కొరవడితే రైళ్లన్ని చెత్తగా మారుటాయి. భారత రైల్వే ప్రయాణికుల కోసం ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రత్యేక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తోంది. రైల్వేలో ఇంత అభివృద్ధి జరుగుతున్నప్పటికీ.. కొన్ని రైళ్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఉన్నాయి. కొన్ని రైళ్లలో ప్రయాణిస్తుంటే ఇలాంటి మురికి రైళ్లు కూడా ఉంటాయా? అనే సందేహం వస్తుంటుంది. మరి అలాంటి మురికి రైళ్లు ఏవో తెలుసుకుందాం.. ఈ రైలు మురికిగా ఉంటుంది. చాలా మంది ప్రయాణికులు దాని పరిశుభ్రత గురించి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2023 లో రైల్వేలకు పరిశుభ్రతకు సంబంధించి 61 ఫిర్యాదులు వచ్చాయి. మీరు ఈ రైలులో టికెట్ బుక్ చేసుకోవాలని ప్లాన్ చేస్తుంటే ఆలోచించడం చాలా ముఖ్యం. ఈ రైలు ఢిల్లీలోని ఆనంద్ విహార్ టెర్మినల్ నుండి బీహార్‌లోని జోగ్ బాని రైల్వే స్టేషన్ మధ్య రాకపోకలు సాగిస్తుంటుంది.

**సహర్సా అమృత్‌సర్ గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్:**

బీహార్ పంజాబ్ వంటి ప్రధాన రాష్ట్రాలను కలిపే కీలకమైన రైళ్లలో ఇది ఒకటి. ఈ రైలులో చాలా సౌకర్యాలు లేవు. రైళ్లలో కనీస సదుపాయాలు సైతం ఉండవు. మురికి టాయిలెట్లు, మురికి క్యాబిన్లు వంటివి దర్శనమిస్తుంటాయి. ఈ రైళ్లలో ప్రయాణిస్తుంటే మురికి సీట్లలో కూర్చున్నట్లు ఉంటుంది. ఈ రైలులో ప్రయాణికులు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం కనిపిస్తుంటుంది. నాన్ స్టాప్‌గా ప్రయాణించే ఈ రైలులో శుభ్రం చేయడానికి కనీసం సమయం ఉండదు. దీంతో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది.

**మాతా వైష్ణో దేవి-బాంద్రా స్వరాజ్ ఎక్స్‌ప్రెస్:**

ఈ రైలు కూడా మురికి రైళ్ల జాబితాలో చేరింది. ఎందుకంటే ఈ రైలులోని శుభ్రత గురించి చాలా మంది ఫిర్యాదు చేశారు. ముంబై నుంచి జమ్మూకశ్మీర్‌లోని వైష్ణోదేవి ఆలయానికి రాకపోకలు రైలులో ఎంతో మంది యత్రికులు ప్రయాణిస్తుంటారు.

**ఫిరోజ్‌పూర్-అగర్తలా త్రిపుర సుందరి ఎక్స్‌ప్రెస్:**

ఈ రైలు పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ నుంచి త్రిపురలోని అగర్తల మధ్య నడుస్తుంది. ఈ రైలు కూడా మురికిగా ఉంటుంది. దీనిపై కూడా ఎన్నో ఫిర్యాదులు ఉన్నాయి. ఈ రైలులో ఎక్కడ చూసినా చెత్తాచెదారంతో నిండి ఉంటుంది. ఇందులో ప్రయాణిస్తుంటే మునికిలో కూర్చున్నట్లు ఉంటుంది. సీట్లు అన్ని కూడా మురికిగా ఉంటాయి.

**అజ్మీర్ జమ్ము తావి పూజ ఎక్స్ప్రెస్:**

రాజస్థాన్‌లోని అజ్మీర్ నుండి జమ్మూ కాశ్మీర్ లోని జమ్ముతావి వరకు నడిచే ఈ సూపర్ ఫాస్ట్ ట్రైన్ మూడు నాలుగు రాష్ట్రాల మీదుగా వెయ్యి కిలోమీటర్ల పైగా ప్రయాణం చేస్తుంది.

# బీసీ హాస్టళ్ల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..?

జగన్ కు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత సవాల్
హాస్టళ్ల దుస్థితికి ముమ్మాటికీ జగనే కారణం
5 ఏళ్లలో ఏనాడూ హాస్టళ్లను, బీసీ విద్యార్థులను పట్టించుకోలేదు
హాస్టళ్లను కూడా సందర్శించిన పాపానపోలేదు
డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు కూడా ఇవ్వలేదు..
మేం అధికారంలోకి రాగానే బీసీ హాస్టళ్లకు మీరు పెట్టిన రూ.150 కోట్ల బకాయిలు చెల్లించాం
ఎప్పటికప్పుడు డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీల చెల్లిస్తున్నాం
వంట పాత్రల కొనుగోలుకు రూ.18 కోట్లు, హాస్టళ్ల మరమ్మతులకు రూ.13 కోట్లు విడుదల చేశాం
హాస్టళ్ల వసతి గదుల నిర్మాణానికి రూ.25 కోట్లు ఇచ్చాం
రూ.40 కోట్ల సీఎస్ఆర్, డీఎంఎఫ్ నిధులు అందజేశాం
హాస్టళ్ల అభివృద్ధికి సొంత నిధులు వెచ్చిస్తున్నకూటమి ఎమ్మెల్యేలు
రాయల రతనాల సీమే సీఎం చంద్రబాబు లక్ష్యం : మంత్రి సవిత



అమరావతి : కూటమి, వైసీపీ ప్రభుత్వాల హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి తీసుకున్న చర్యలపై చర్చకు సిద్ధమా..? అని జగన్ ను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత సవాల్ విసిరారు. అయిదేళ్ల పాటు బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను గాలికొదిలేసిన వ్యక్తి... నేడు మొసలి కన్నీరు కారుస్తూ నీలి మీడియాలో తప్పుడు రాతలు రాస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో ఏనాడూ సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే బీసీ విద్యార్థులకు గత ప్రభుత్వం పెట్టిన రూ.150 కోట్ల బకాయిలను చెల్లించడమే కాకుండా, హాస్టళ్ల మరమ్మతులకు, నిర్మాణాలకు నిధులు మంజూరు చేశామన్నారు. ఎప్పటికప్పుడు డైట్ బిల్లులతో పాటు కాస్మొటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నామన్నారు. కూటమి ఎమ్మెల్యేలు తమ సొంత నిధులతో హాస్టళ్లను అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఇదీ తమ ప్రభుత్వానికి, కూటమి ఎమ్మెల్యేలకు పేద పిల్లల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఆదివారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. రెండ్రోజుల నుంచి జగన్ రెడ్డి తన సొంత నీలి మీడియాలో హాస్టళ్ల పిల్లల గురించి మొసలి కన్నీరు కారుస్తున్నాడన్నారు. ఆయన చేసిన తప్పులన్నీ తమ ప్రభుత్వానికి అంటగడుతూ, వార్తలు రాయిస్తున్నారన్నారు. జగన్ రెడ్డి తీరు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని, చిన్న పిల్లలు కూడా నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

### 5 ఏళ్లు అధికారంలో ఉండి ఏం చేశావ్...?

ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... హాస్టళ్ల గురించి, వాటిలో చదవే పేదల పిల్లల గురించి ఏనాడూ పట్టించుకోలేదని మంత్రి సవిత మండిపడ్డారు. అయిదేళ్లలో ఏ ఒక్క హాస్టల్ అభివృద్ధికి కూడా రూపాయి ఇవ్వలేదన్నారు. డైట్ బిల్లులు రూ.110 కోట్లు, కాస్మొటిక్ ఛార్జీలకు రూ.31.02 కోట్లు, వసతి గృహాల్లో చేపట్టిన మరమ్మతులకు రూ.9 కోట్లు .. ఇలా రూ.150 కోట్ల ను బీసీ విద్యార్థులకు బకాయిలు పెట్టారన్నారు. కనీసం విద్యుత్ బల్బు కాలిపోయినా, కుళాయి ట్యాప్ విరిగిపోయినా పట్టించుకోలేదన్నారు. అయిదేళ్ల కాలంలో ఏనాడూ హాస్టళ్లను సందర్శించిన పాపాన పోలేదని, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులను గాలికొదిలేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ అయిదేళ్లూ ఏం చేశారని జగన్ ను మంత్రి సవిత నిలదీశారు.

### మీ బకాయిలు మేం చెల్లించాం...

'అయిదేళ్లలో బీసీ బిడ్డలకు మీరు పెట్టిన రూ.150 కోట్ల బకాయిలను మా ప్రభుత్వం చెల్లించింది' అని మంత్రి సవిత తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డల కష్టాలను చూసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ చలించిపోయారన్నారు. అధికారంలోకి రాగానే గత ప్రభుత్వ బకాయిలు చెల్లించారన్నారు. ఒకవైపు అప్పులు చెల్లిస్తూనే. మరోవైపు వంట పాత్రల కొనుగోలుకు రూ.18 కోట్లు, హాస్టళ్ల మరమ్మతులకు రూ.13 కోట్లు, హాస్టళ్ల వసతి గదులు నిర్మాణానికి రూ.25 కోట్లు అందజేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్ల అభివృద్ధికి రూ.40 కోట్ల సీఎస్ఆర్, డీఎంఎఫ్ నిధులు సేకరించి అందజేశామన్నారు. ఎప్పటికప్పుడు డైట్ బిల్లులు, కాస్మొటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నామన్నారు. కార్పొరేట్ సంస్థలకు ధీటుగా పేద పిల్లలు పోటీ పడాలని... బీసీ హాస్టళ్లలో ఎస్సార్ శంకరన్ సెంటర్లు, సీసీ కెమెరాలు, ఇన్వర్టర్లు, ఆర్వో ప్లాంట్ లు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులకు జగన్ రెడ్డి పెట్టిన డైట్ బిల్లులు, కాస్మొటిక్ ఛార్జీల బకాయిలు కూడా తమ ప్రభుత్వమే చెల్లించిందన్నారు. ఎంజేపీ స్కూళ్ల విద్యార్థుల ట్రంకు పెట్టెలు, వంట పాత్రల కోసం రూ.నాలుగు కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేస్తున్నామని, స్పోర్ట్స్ కిట్లు కూడా అందజేస్తున్నామని తెలిపారు.

### సొంత నిధులతో హాస్టళ్ల అభివృద్ధి

ఒకవైపు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తుంటే, మరోవైపు టీడీపీ, బీజేపీ, జనసేనకు చెందిన కొందరు ఎమ్మెల్యేలు, ఎంపీలు సొంత నిధులు పేద విద్యార్థుల కోసం వెచ్చిస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. తనతో సహా 56 మంది ఎమ్మెల్యేలు తమ నియోజక వర్గాల్లోని హాస్టళ్ల అభివృద్ధికి సొంత నిధులు ఖర్చు చేశారన్నారు. పేదల విద్యార్థుల అభ్యున్నతి పట్ల తమ ప్రభుత్వానికి, కూటమి ఎమ్మెల్యేలకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శమని మంత్రి సవిత వెల్లడించారు.

### చర్చకు సిద్ధమా..?

కూటమి ప్రభుత్వం, వైసీపీ ప్రభుత్వ హయాంలో హాస్టళ్ల అభివృద్ధికి తీసుకున్న చర్యలకు చర్చలకు సిద్ధమా..? అని జగన్ కు మంత్రి సవిత ఛాలెంజ్ విసిరారు. అయిదేళ్ల వైసీపీ పాలనా కాలంలో ఏనాడైనా హాస్టళ్లను సందర్శించారా..? అని ప్రశ్నించారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థులకు ఇప్పటికే లక్ష దుప్పట్లు అందజేశామన్నారు. మరో రెండు లక్షల దుప్పట్లను త్వరలో అందజేయబోతున్నామన్నారు. ప్రతి అంశాన్నీ రాజకీయం చేయడం, డైవర్షన్ పాలిటిక్స్ తెరతీయడం జగన్ కు, వైసీపీ నాయకులకు అలవాటైపోయిందన్నారు. 2014-19లో అప్పటి టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసిన ఎంజేపీ స్కూళ్లు 70 నుంచి 80 శాతం పూర్తయినా తరవాత వచ్చిన జగన్ వాటి నిర్మాణాలను పూర్తి చేయలేదన్నారు. ఆయా స్కూళ్ల నిర్మాణాలకూ కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. పీ-4 మోడల్ లో బీసీ హాస్టళ్లను మరింత అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు మంత్రి సవిత వెల్లడించారు.

### రాయల రతనాల సీమే చంద్రబాబు లక్ష్యం

రాయలసీమకు సాగు, తాగునీరందించి రతనాల సీమగా మార్చడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత స్పష్టంచేశారు. 2014-19లో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం సీఎం చంద్రబాబు రూ.12,441 కోట్లు వెచ్చించారన్నారు. అదే జగన్ రెడ్డి... అయిదేళ్ల కాలంలో కేవలం రూ.2,011 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పడిన ఏడాది కాలంలో రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.6,613 కోట్ల ఖర్చు చేశామన్నారు. ఈ ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబునాయుడు 1996 మార్చి 11న శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. హంద్రీ-నీవా(హెచ్ఎన్ఎస్ఎస్) ప్రాజెక్టు ద్వారా 6,02,500 ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందించనున్నామన్నారు. హంద్రీ-నీవా ఫేజ్-1, ఫేజ్-2 కింద కూటమి ప్రభుత్వం 12 నెలల కాలంలో రూ.3,873 కోట్లు ఖర్చు చేసిందన్నారు. జగన్ ప్రభుత్వం అయిదేళ్లలో కేవలం రూ.515.78 కోట్లు మాత్రమే వెచ్చించిందన్నారు. ఈ ప్రాజెక్టుకు టీడీపీ ప్రభుత్వంలోనే రూ.11,535 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి సవిత తెలిపారు.

# విజన్ ఉన్న నాయకుడు మంత్రి నారాయణ

మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ
పుట్టిన గడ్డకు న్యాయం చేయగలిగిన వ్యక్తి నారాయణ అంటూ వెల్లడి
ఐదో డివిజన్ ని ఆరవపాలెం బోడిగాడి తోట వద్ద పార్కు ప్రహరీ గోడ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ,
నగర అధ్యక్షుడు మామిడాల మధు
సిఎస్ఆర్ ఫండ్ ద్వారా నాలుగు కోట్ల రూపాయలతో పార్క్ అభివృద్ధి
ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పాటుపడే వ్యక్తి నారాయణ
వచ్చే ఎన్నికల్లో లక్ష మెజారిటీతో నారాయణ గెలవడం ఖాయం: నగర అధ్యక్షుడు మామిడాల మధు వెల్లడి



నెల్లూరు : పుట్టిన నేల రుణం తీర్చుకోవాలని నిరంతరం తాపత్రయపడే వ్యక్తి మంత్రి పొంగూరు నారాయణ అని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ అన్నారు. ఆయన్ని గెలిపించుకోవడం నెల్లూరు ప్రజల అదృష్టం అన్నారు. జిల్లా ప్రజలు, సీఎం చంద్రబాబు నాయుడు పెట్టుకున్నా నమ్మకానికి తగ్గట్టుగా మంత్రి నారాయణ జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని వెల్లడించారు. ఆయన నాయకత్వంలో పనిచేస్తూ ఉండడం గర్వంగా ఉందని అనురాధ అన్నారు. ప్రజల బాగోగులతో పాటు కార్యకర్తల సంక్షేమం కోసం శ్రమిస్తున్న గొప్ప వ్యక్తి మంత్రి నారాయణని కొనియాడారు.. నెల్లూరు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు పార్కులు అందుబాటులో తెచ్చిన ఘనత నారాయణకే చెందుతుందన్నారు..రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పార్కులకు ఆధునికరణ పనులు చేస్తూ శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు..అందులో భాగంగా ఐదవ డివిజన్లోని బోడిగాడి తోట వద్ద పార్కును ఫండ్ సుమారు 4కోట్ల రూపాయలతో ప్రారంభిస్తున్నట్లు అనురాధ తెలిపారు. ఈ క్రమంలో ఇవాళ 91 లక్షల రూపాయలతో ప్రహరీ గోడకు భూమి పూజ చేశారు.. అనంతరం ఆమె మీడియాతో ఎండ్ టు ఎండ్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టి పూర్తి చేసిన ఘనత మంత్రి నారాయణకె దక్కుతుందన్నారు.. పార్కులో భద్రత ఉండాలని సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశారన్నారు.. మంచి మనసున్న వ్యక్తి నారాయణ సార్ అని తెలిపారు..ఇదే డివిజన్లలో స్మార్ట్ షాప్ లు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు..

### అనంతరం నగర అధ్యక్షుడు మామిడాల మధు మాట్లాడుతూ

వచ్చే ఎన్నికల్లో లక్ష మెజారిటీతో మంత్రి నారాయణ గారు గెలుస్తారని.. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి మంత్రి నారాయణ అని కొనియాడారు .. ప్రజల క్షేమమే తన క్షేమం అంటూ అభివృద్ధిలో ఎక్కడ రాజీలేని విధంగా నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీ మారుస్తున్న వ్యక్తి మంత్రి నారాయణని తెలిపారు.. దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యకర్తల కోసం సహాయనిధి ఏర్పాటు చేయడం.. ప్రజల కోసం ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు పార్కులు.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ.. రెండు రూపాయలకే మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించడం.. ఇలా అనేక కార్యక్రమాలు చేసి చెప్పిన విధంగా మాటకి కట్టుబడిన వ్యక్తి నారాయణ సార్ అని తెలిపారు.. విజన్ ఉన్న నారాయణ సార్ లాంటి వ్యక్తిని ప్రజలు ఎన్నుకోవడం ఇటు ఎమ్మెల్యేగా అటు మంత్రిగా ప్రజలు చేసుకున్న అదృష్టం అని తెలిపారు.. ఈసారి వచ్చే ఎన్నికల్లో లక్ష మెజారిటీతో గెలవడం ఖాయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో లెక్కల వెంకరెడ్డి, గంగాధర్, విజయమ్మ,శైలజ, శోభన,సుమన్,మణి, హబీబ్,ప్రసాద్, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ

తెలుగు జాతి కీర్తిని ప్రపంచానికి
చాటిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్
రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి



నూజివీడు : చాట్రాయి మండలం తుమ్మగూడెం గ్రామంలో నిర్మించిన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహాన్ని రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు ,కె డి సీసీ చైర్మన్ నెట్టెం రఘురాం పాల్గొన్నారు. అనంతరం స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో టిడిపిని స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలక పగ్గాలు చేపట్టి ఢిల్లీ గద్దె ను సైతం వణికించిన నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు.తెలుగుదేశం పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే రాష్ట్రంలో పాలక పగ్గాలను చేపట్టి సంక్షేమ పథకాల అమలును ఎలా చేయాలో చేసి చూపి జాతీయ రాజకీయాలను సైతం ప్రభావితం చేసిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు,ఆయన ప్రవేశపెట్టిన రెండు రూపాయల కిలో బియ్యం నేటికీ వారి పాలనను గుర్తుచేస్తుందన్నారు,కూడు, గుడ్డ నీడను పేదలకు అందించిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు, స్త్రీలకు ఆస్తి హక్కు కల్పించిన మహానుభావుడు, బడుగు బలహీన వర్గాలకు చట్ట సభల్లో ప్రవేశం కల్పించి రాజకీయ చైతన్యం తెచ్చిన నాయకుడు ఎన్, టి, ఆర్, పార్టీ స్థాపించిన 9 నెలల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన గొప్ప నాయకుడు ఎన్,టి, ఆర్, అని కొనియాడారు.రాజకీయంగా, సాంఘిక,సంక్షేమ పరంగా అనేక సంస్కరణలు తీసుకొచ్చి పేద ప్రజల స్థితిని గతిని మార్చిన నాయకుడు ఎన్టీఆర్ అని ఆయన పేర్కొన్నారు. ఆయన తరువాత రాష్ట్ర పాలక పగ్గాలను చేపట్టిన చంద్రబాబు తన మార్క్ రాజకీయాన్ని చూపుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పయనించేలా చేశారన్నారు. ఐటి రంగంలో ఆంధ్ర రాష్ట్రాన్ని రాజధానిగా మార్చిన ఘనత ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో అందరూ చూశారన్నారు. అదే రీతిన నవ్యాంధ్ర రాజధాని నిర్మాణాన్ని పరుగులు పెట్టిస్తూ ఒకవైపు అభివృద్ధి మరోవైపు ప్రజా సంక్షేమ పథకాలతో మరోసారి రాష్ట్రాన్ని జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలుపుతున్నారన్నారు పేదవాడికి కేవలం సంక్షేమ పథకాలు అందించడమే కాక వారు ఆర్థికంగా నిలదొక్కుకొని మరో 10 మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు, తాత ఎన్టీఆర్ తండ్రి చంద్రబాబు రాజకీయ వారసత్వ బాటలో నడుస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో ఐటీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ లను స్థాపించే విధంగా పాలన ముందుకు సాగుతున్నారన్నారు. టిడిపి యువ నాయకులు నారా లోకేష్ యువ గళంతో తన విజన్ ఏమిటో ముందే చెప్పారన్నారు. టిడిపి కార్యకర్తల పార్టీ అని పసుపు సైనికులుగా గత ఐదు సంవత్సరాలు ఎన్నో అవమానాలను బాధలను ఎదుర్కొన్న కార్యకర్తలు పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో వారి త్యాగాలను మరువలేమన్నారు. ఏ కార్యకర్తకు నియోజకవర్గంలో తమకు అండలేదు అనే పరిస్థితి ఉండకూడదని ప్రతి ఒక్క కార్యకర్తకు పేదవాడికి పార్టీ అండగా నిలుస్తాదని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# జిల్లా ఎస్పీ రత్న చేతుల మీదుగా అవార్డు




ముదిగుబ్బ జిల్లా ఎస్పీ రత్న చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది,మేడమ్‌కికృతజ్ఞతలు తెలియజేసిన శ్యామరావు సిఐలి. ముదిగుబ్బ రూరల్. శ్రీ సత్య సాయి జిల్లా.

# కసాపురం దేవస్థానం, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ విజయం

## శివ, లాలూ అద్భుతమైన బ్యాటింగ్



**జులై 27:** అనంతపురం జులై 27: ఆంధ్రప్రదేశ్ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ ప్రి క్వాటర్ ఫైనల్స్ మ్యాచ్ లు రెండోవ రోజు అనంత క్రీడా మైదానంలో ఆర్డీటీ ఏ గ్రౌండ్లో మధ్యాహ్నం కసాపురం దేవస్థానం, ఎస్.కె.యూనివర్సిటీ మధ్య జరిగిన మ్యాచ్ లో టాస్ గెలిచిన ఎస్.కె.యూనివర్సిటీ 20 ఓవర్లలో 178 పరుగులు చేసి 7 వికెట్లు కోల్పోయింది. సూర్య 42 బంతుల్లో 1 సిక్స్, 6 ఫోర్లతో 55 అర్ధ సెంచరీ సాధించాడు ప్రణీత్ (30) రామ్ (29), పరుగులు తీశారు. కసాపురం బౌలర్లు శివ 2 వికెట్లు, హరి, శివ, వినయ్ ఒక్కొక వికెట్ తీసుకున్నారు 18.2 ఓవర్లలో 182 పరుగులు చేయడంతో కసాపురం 8 వికెట్లతో విజయం సాధించింది శివ, లాలూ అద్భుతమైన బ్యాటింగ్ తో జట్టును విజయతీరనికి చేర్చారు వీరు ఇద్దరు కలిసి 3వ వికెట్ కు 110 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. శివ 60 బంతుల్లో 2 సిక్సర్లు, 11 ఫోర్లతో 79 పరుగులతో నాటౌట్గా నిలిచాడు లాలూ 33 బంతుల్లో 1 సిక్స్ 7 ఫోర్లతో 58 పరుగులతో నాటౌట్ గా నిలిచాడు. సూరి, ప్రణీత్ ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు



### పుట్టపర్తి పోలీస్ వర్సెస్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్





మధ్యాహ్నం ఆర్డీటీ బి గ్రౌండ్లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పుట్టపర్తి పోలీస్ జట్టు నిర్ణీత 17 ఓవర్లలో 154/6 పరుగులు తీశారు. ప్రసాద్ (30), నాగరాజు (28), వీరన్న (19), ఆమరేష్ (17), యాసిన్ (13) పరుగులు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ బౌలర్లు వెంకీ 2, లోకేష్ 2, ప్రసాద్ ఒక వికెట్ తీసుకున్నారు. 155 పరుగుల లక్ష్యాన్ని 16 ఓవర్లలో పూర్తి చేసి 6 వికెట్లతో విజయం సాధించిన ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్. గిరి (35), ఉదయ్ (35), దినేష్ (24), సురేష్ (14) పరుగుల తీశారు. ఆమరేష్ 3 వికెట్లు, వీరు, ప్రసాద్, శీన ఒక్కొక వికెట్ తీసుకున్నారు. వచ్చే వారం ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగస్థుల టోర్నీ క్వాటర్ ఫైనల్స్ మ్యాచ్ లు జరుగుతాయని వెట్రన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయరాజు తెలిపారు.

# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా రుక్మిణి కళ్యాణం

**అధిక సంఖ్యలో పాల్గొన్న యువతి యువకులు**

**శ్రీ భక్తంజనేయ స్వామి దేవాలయం లో మంచి వరుడు లేదా మంచి వధువు కోరుకునే యువతి యువకులకు సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో రుక్మిణి కళ్యాణం నిర్వహించారు**





అనంతపురం అర్బన్( : ఈ రుక్మిణి కళ్యాణ ఘట్టం మరియు పూజ కార్యక్రమం హైదరాబాద్ జీయర్ స్వామి శిష్యులు మాధవ చార్యులు మరియు వారి శిష్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదట గో పూజ తో ప్రారంభమై విశ్వ క్ సేన ఆరాధన నిర్వహించారు. అనంతరం చిన్మయ మిషన్ ఆత్మవిదానంద స్వామి కళ్యాణం పై ప్రవచన కార్యాక్రమం నిర్వహించారు. 8మంది కన్నే పిల్లలను కృష్ణుడు భార్య లుగా భావించి కన్యకా పూజ నిర్వహించి పెళ్లి కాని యువతి యువకులకు ప్రత్యేక పూజ నిర్వహించి వరుణ వాయనం (టెంకాయ,జిలా కర్ర బెల్లం, కల్యాణ అక్షింతలు) అందించమని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ్ సాయి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మనూరు నాగరాజు దంపతులు, సంధ్య మూర్తి, సాయి ట్రస్ట్ సభ్యులు నారాయణ, రాఘవేంద్రపాల్గొన్నారు.

# స్కూల్ ఎడ్యుకేషన్, కదిరి టీచర్స్ విజయం

## మహేష్, పవన్ అర్ధ సెంచరీలు





అనంతపురం : ఆంధ్రప్రదేశ్ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ ప్రి క్వాటర్ ఫైనల్స్ మ్యాచ్ లు రెండోవ రోజు అనంత క్రీడా మైదానంలో ఆర్డీటీ ఏ గ్రౌండ్లో పోస్టల్ డిపార్ట్మెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ మధ్య జరిగిన పోటీలో స్కూల్ ఎడ్యుకేషన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకొని 20 ఓవర్లలో 176 పరుగులు చేసి 5 వికెట్లు కోల్పోయింది. మహేష్ 56 బంతుల్లో 3 సిక్సర్లు, 6 ఫోర్లతో 79 అర్ధ సెంచరీ సాధించాడు లాలూ (37), సాయి (28) పరుగులు తీశారు. పోస్టల్ బౌలర్లు శివ 2 వికెట్లు, తిరుపాల్, ప్రవీణ్, జైపాల్ ఒక్కొక వికెట్ తీసుకున్నారు పోస్టల్ డిపార్ట్మెంట్ 20 ఓవర్లలో 127 పరుగులు చేయడంతో స్కూల్ ఎడ్యుకేషన్ 49 పరుగులతో విజయం సాధించింది పవన్ కుమార్ (42), మద్దిలేటి (21), మహేష్ (13), శేఖర్ (13), పరుగులు తీశారు స్కూల్ ఎడ్యుకేషన్ బౌలర్లు చంద్ర 2 వికెట్లు, మహేష్ 2 వికెట్లు, చిరు, రాము, లాలూ ఒకొక్క వికెట్ తీసుకున్నారు.

### అనంతపురం అడ్వొకేట్స్ వర్సెస్ కదిరి టీచర్స్



చివరి ఓవర్ వరకు ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్ లో కదిరి టీచర్స్ 15 పరుగులతో విజయం సాధించింది ఉదయం ఆర్డీటీ బి గ్రౌండ్లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కదిరి టీచర్స్ 20 ఓవర్లలో 182/5 పరుగులు కదిరి టీచర్స్ పవన్ 34 బంతుల్లో 9 ఫోర్లతో 50 అర్ధ సెంచరీ సాధించాడు. ఆనంద్ (33) చందు (28) రఫీ (23) పరుగులు తీశారు. అశోక్, చంద్ర, నాగరాజు, సురేష్ ఒక్కొక్క వికెట్ పడగొట్టారు. అడ్వొకేట్స్ 20 ఓవర్లలో 169 పరుగులు చేసి ఓటమి పాలయ్యారు. సురేష్ (43), అరవింద్ (33), కిరణ్ (22) పరుగులు తీశారు. కుల్లాయి 2 వికెట్లు, భార్గవ్ 2 వికెట్లు, రవి, చందు ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు. వచ్చే వారం ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగస్థుల టోర్నీ క్వాటర్ ఫైనల్స్ మ్యాచ్ లు జరుగుతాయని వెట్రన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయరాజు తెలిపారు.

# హెపటైటిస్ పెరుగుతున్న మరణాలు

**అంతర్జాతీయ హెపటైటిస్ దినోత్సవం**

**డా. ఎం. దినేష్**

**కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్**

**కిమ్స్ సవీర, అనంతపురం**

అనంతపురం వైద్యం, : ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది తమకు తెలియకుండానే హెపటైటిస్‌తో బాధపడుతున్నందు వల్ల, ఈ వ్యాధి పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది. ప్రతి సంవత్సరం జూలై 28న ప్రపంచ హెపటైటిస్ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ సంవత్సరం “హెపటైటిస్ మనం విడమర్చి ఆలోచించుదాం” అనే థీమ్ తో ముందుకు వెళ్తున్నారు. అంటే హెపటైటిస్ గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ఈ సంవత్సరం థీమ్ తెలియజేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా హెపటైటిస్ కారణంగా సంవత్సరానికి 10 లక్షల కంటే ఎక్కువ మంది మరణిస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఆ సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇప్పుడు వర్షకాలం కాబట్టి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తేడా లేకుండా నీరు కలుషితం అయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. హెపటైటిస్ అనేది ఒక కాలేయ వ్యాధి. సాధారణంగా వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుంది. ఇది లివర్ కేన్సర్, లివర్ ఫెయిల్యూర్ సహా అనేక ఇతర కాలేయ సమస్యలకు దారి తీస్తుంది. హెపటైటిస్ ఏ ఎక్కువగా మలంతో కలుషితమైన నీరు తాగడం లేదా ఆహారం తినడం లేదా అది సోకిన వ్యక్తిని ప్రత్యక్షంగా తాకడం వల్ల వస్తుంది. దీని లక్షణాలు త్వరగానే నయం అవుతాయి. దాదాపు ప్రతి ఒక్కరూ దీని నుంచి కోలుకుంటారు. అయితే, ఒక్కోసారి ఇది కాలేయం దెబ్బతినేందుకు కారణమై, ప్రాణాంతకం కావచ్చు. కలుషితమైన ఆహారం లేదా నీరు ఉన్న ప్రాంతాలలో హెపటైటిస్ ఏ కారణంగా అంటువ్యాధులు ఎక్కువయ్యే అవకాశం ఉంది.



## హెపటైటిస్ బీ సర్వసాధారణంగా ఇలా వ్యాపిస్తుంది:

పుట్టుక, కాన్పు సమయంలో తల్లి నుంచి బిడ్డకు, పిల్లలకు పిల్లలు కాంటాక్ట్‌లో ఉండటం వల్ల, కలుషితమైన సూదులు, సిరంజీలు, పచ్చబొట్టు పొడిపించుకోవడం, గుచ్చడం లేదా ఇన్ఫెక్షన్ సోకిన రక్తం, శరీర ద్రవాలు తగలడం (ఉదాహరణకు, సెక్స్ సమయంలో), హెపటైటిస్ సీ, డీ ఇన్ఫెక్షన్ సోకిన రక్తాన్ని తగలడం ద్వారా కూడా వ్యాపిస్తాయి. ఉదాహరణకు సూదులు, సిరంజీలను తిరిగి ఉపయోగించడం ద్వారా లేదా కలుషితమైన రక్తాన్ని ఎక్కించడం ద్వారా ఇవి వ్యాపిస్తాయి. హెపటైటిస్ బీ ఉన్న వ్యక్తులు మాత్రమే హెపటైటిస్ డీ బారిన పడతారు. హెపటైటిస్ బీ కారణంగా దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్‌తో బాధ పడుతున్న దాదాపు 5% మంది విషయంలో ఇది జరుగుతుంది. ప్రత్యేకించి ఇది వాళ్లకు తీవ్రమైన ఇన్ఫెక్షన్‌ను కలుగజేస్తుంది. హెపటైటిస్-ఈ అనే వ్యాధి కలుషిత ఆహారం తినడం, కలుషిత నీరు త్రాగడం వల్ల సోకుతుంది.

## హెపటైటిస్‌లో ఈ కింది లక్షణాలు ఉండవచ్చు:

**జ్వరం, అలసట, ఆకలి లేకపోవడం,**

**అతిసారం, వికారం, పొట్ట చుట్టూ నొప్పి**

ముదురు రంగు మూత్రం, లేత రంగు మలం, కామెర్లు (చర్మం పసుపు రంగులోకి మారడం, కళ్ళు తెల్లగా మారడం) కాకపోతే, హెపటైటిస్‌తో బాధపడుతున్న చాలా మందిలో వీటికి సంబంధించిన తేలికపాటి లక్షణాలు మాత్రమే కనిపిస్తాయి. కొన్నిసార్లు అసలు కనిపించవు కూడా. దీని వల్ల ప్రమాదం ఏమిటంటే, వాళ్లకు తెలియకుండానే వాళ్ల ఇన్ఫెక్షన్ మరొకరికి సోకవచ్చు. హెపటైటిస్ ఏ, బీ బారిన పడకుండా నిరోధించడానికి టీకాలు ఉన్నాయి. పుట్టినప్పుడు శిశువులకు ఇచ్చే హెపటైటిస్ బీ వ్యాక్సిన్ తల్లుల నుంచి పిల్లలకు వ్యాధిని సంక్రమించకుండా నిరోధిస్తుంది. ఇది హెపటైటిస్ డీ నుంచీ రక్షిస్తుంది.

# పదవి విరమణ చేసిన ఆర్ఇఎఫ్ నాయకులలకు ఆత్మీయ సన్మానం

ఆర్ ఇ ఎఫ్




అనంతపురం అర్బన్, : బడుగు బలహీన వర్గాల ఉద్యోగస్తుల సమస్యలపై నిరంతరం పోరాడిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఉద్యోగస్తులు సమస్యలపై రాజీలేని ఉద్యమాలు చేసిన రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వలిగొండ రామకృష్ణ జిల్లా గౌరవాధ్యక్షుడు కోటి మల్లేష్ రాష్ట్ర కార్యదర్శి యల్లయ్య కి ఘన సన్మానం చేయడం జరిగింది. ఇటీవల పదవి విరమణ పొందినటువంటి ఆర్ ఇ ఎఫ్ నాయకులు మహాత్మా జ్యోతిరావు పూలే భారతరత్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం నిరంతరం పాటుపడిన వీరు యొక్క ఉద్యమ నేపథ్యని వీరు చేసిన త్యాగాలను ఇక్కడ హాజరైనటువంటి వక్తలు కొనియాడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు మాదిగ దండోరా రాయలసీమ అధ్యక్షుడు హెచ్చకులప్ప మాదిగ తదితరులుపెద్ద ఎత్తున పాల్గొని ఘన సన్మానం చేసి సభను విజయవంతంగా జరపడం జరిగింది పదవి విరమణ పొందిన తర్వాత కూడా ఈ వర్గాల కోసం పనిచేస్తామని సన్మాన గ్రహీతలు ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రామచంద్ర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి నాగభూషణ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముత్యాలరాజు దాసరి ఆదినారాయణ మాజీ ఆర్ ఇ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ ఎస్ ఓ తలారి శ్రీనివాసులు రిజర్వేషన్ సాధికారిక పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జీవీ ఉజ్వల్ రాష్ట్ర స్పోక్స్ పర్సన్ ఏ గోవిందు మల్లికార్జున మహమ్మద్ రఫీ వెంకటేష్ జేఎన్టీయూ నాయకులు ఉమా శంకర్ మైనార్టీ నాయకుడు భాష దళిత బడుగు బలహీన వర్గాల నాయకుడు చౌడికి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బిసిలకు చట్టసభ లలో 44% శాతం రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేయాలని సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరా రెడ్డి కి విజ్ఞప్తి.



: ఆగస్టు 3 న జరిగే బహుజనుల ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఆహ్వానం. రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్ పి ఎస్) మరియు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఇ ఎఫ్)రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్ పి ఎస్) మరియు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్( ఆర్ ఈ ఎఫ్) ఆధ్వర్యంలో ఆగస్టు మూడ(3)వ తేదీన బహుజన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం జయప్రదం చేసే కార్యక్రమంలో భాగంగా ఆర్ పి ఎస్ మరియు ఆర్ ఇ ఎఫ్ వ్యవస్థాపకులు డాక్టర్ పోతుల నాగరాజు ఆధ్వర్యంలో అనంతపురం పట్టణానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ సి డబ్ల్యూ సి మెంబర్ గౌరవనీయులు పెద్దలు శ్రీ రఘువీరా రెడ్డి ని మరియు హిందూపురం మాజీ ఎంపీ గౌరవనీయులు పెద్దలు గోరంట్ల మాధవ్ ని ఆహ్వాన పత్రాన్ని అందించి కార్యక్రమానికి రావాలని విన్నవించడం జరిగింది పార్టీ లలో ల రిజర్వేషన్ల పైన జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో వాటా కోసం మీరు కృషి చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఈ ఎఫ్ జాతీయ కన్వీనర్ జీ నాగభూషణం ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ ఆర్ ఇ ఎఫ్ జిల్లా అధ్యక్షులు టి రాజా రమేష్ ఆర్ ఈ ఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్లు ఆర్ మల్లికార్జున యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



# బాబు పాలనలో మోసం గ్యారెంటీ

**పేదలు నివసించే ప్రాంతాలను కూడా అభిరుద్ధి చేసిన ఘనత వైసీపీది**

**మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులుసైపుల్లా బేగ్**



అనంతపురం. : రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలకు ష్యూరిటీ లేకపోగా మోసం మాత్రం గ్యారెంటీ అని మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ సైపుల్లా బేగ్ విమర్శించారు.నగరంలోని సాయి నగర్ లో నిర్వహించిన ‘బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ’ కార్యక్రమంలో సైపుల్లా బేగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు చేసిన మోసాలను వివరించారు. ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని చంద్రబాబు ఎన్నికల ముందు కల్లబొల్లి కబుర్లు చెప్పారన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదన్న నిజాన్ని ప్రజలు గుర్తించాలన్నారు..హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలిన కూటమి ప్రభుత్వం పాలనను నిలదీయటానికి వైసిపి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు ఆలమూరు శ్రీనివాస రెడ్డి , గౌస్ బేగ్ , మారుతీ నాయుడు , జయరాం నాయక్ , రవితేజ , పెన్నుఓబులేసు , స్థానిక నాయకులు హుస్సేన్ పీరా , షైక్ జావీద్ , రాజు , ఖాదర్ బాషా , నారాయణ రెడ్డి , అకీబ్ , మహబూబ్ బాషా , షామ్మియా , సాదిక్ , జాకిర్ , సయ్యద్ జావీద్ , మనోజ్ , పాల్గొన్నారు.



# ఆత్మీయ సన్మాన కార్యక్రమం




అనంతపురం జిల్లా : **జులై 27:** పదవీవిరమణ చేసిన ఆర్ ఇ ఎఫ్ నాయకులు వలగొండ రామకృష్ణ కోటి మల్లేష్ యల్లయ్య కి ఆత్మీయ సన్మాన కార్యక్రమం

# పెద్దవడుగూరు మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు తెలియజేయడమేమనగా



తాడిపత్రి: తాడిపత్రి మున్సిపల్ ఛైర్మెన్ జెసి ప్రభాకర్ రెడ్డి మరియు తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి రేపు పెద్దవడుగూర్ కి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురించి చర్చించడానికి వస్తున్నారు కావున పెద్దవడుగూర్ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యాకర్తలు నాయకులు అందరూ జేసీ దివాకర్ రెడ్డి పంక్షన్ హాల్ కు ఉదయం 10:00 రావలిసింది గా కోరడమైనది మధ్యనము 12 గంటలకు విందు కలదు అని తెలిపారు .

# మహిళ, శిశు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ కమిటీ గౌరవ సభురాలిగా “పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి : శాసనసభ స్పీకర్, శాసనమండలి చైర్మన్ల ఆధ్వర్యంలో 2025 నుంచి 2026కు ఉభయ సభల సభ్యులతో సంయుక్త కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఒక్కో కమిటీలో 10 నుంచి 12 మంది సభ్యులని నియమించింది. గౌరు చరిత గా అధ్యక్షతన మహిళ, శిశు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ కమిటీ ఏర్పాటు చేయగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ని గౌరవ సభ్యురాలిగా నియమించారు.

# పలు శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి



ఆదివారం : పలు శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

# గుంతకల్లు నూతన మార్కెట్ యార్డ్ ప్రమాణ స్వీకారోత్సవం






గుంతకల్ : గుంతకల్లు నందు నూతన మార్కెట్ యార్డ్ పదవి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యే శ్రీ గుమ్మనూరు జయరాం తో కలిసి పాల్గొనడం జరిగింది. నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సుగాలి లక్ష్మీదేవి వైస్ చైర్మన్‌గా నియమితులైన రాణా ప్రతాప్, అలాగే కమిటీ డైరెక్టర్లందరికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశాను. రైతుల శ్రేయస్సు కోసం, మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం నూతన బృందం నిబద్ధతతో పనిచేయాలని ఆశిస్తున్నాను. మన రైతులు బలోపేతం కావాలి అంటే ఇలాంటి వ్యవస్థలు బలపడాలి. ప్రజల ఆశయాల కోసం పనిచేసే ప్రతి నాయకత్వానికీ మా పూర్తిస్థాయి సహకారం ఉంటుంది అని తెలిపారు.

# పియాజియో ఈ-ఆటో

ప్రారంభ ధర రూ.3.30 లక్షలు



మూడు చక్రాల వాహన తయారీ సంస్థ పియాజియో..దేశీయ మార్కెట్లోకి సరికొత్త ఈ-ఆటోను అందుబాటులోకి తీసుకొచ్చింది. రెండు రకాల్లో లభించనున్న ఈ వాహనం ప్రారంభ ధర రూ.3. 30 లక్షలు కాగా, గరిష్ఠంగా రూ.3. 88 లక్షలుగా నిర్ణయించింది. దీంట్లో 7.5 కిలోవాట్ల బ్యాటరీతో తయారైన యాప్ ఈ-సిటీ ఎఫ్ఎక్స్ మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 174 కిలోమీటర్లు ప్రయాణించనుండగా, అలాగే యాప్ ఈ-సిటీ మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 236 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఈ సందర్భంగా కంపెనీ చైర్మన్ డియాగో గ్రాఫీ మాట్లాడుతూ.. కొత్తధనం కోరుతున్న వారికి ఈ ఆటో సరైనదని, దీనిపై ఐదేండ్లు లేదా 2.25 లక్షల కిలోమీటర్ల వరకు వ్యారెంటీ కల్పిస్తున్నట్టు చెప్పారు.

# టెక్స్‌టైల్‌రంగంలో పెట్టుబడులు పెట్టండి



ఇతర రాష్ట్రాలతో పోలిస్తే టెక్స్‌టైల్ రంగం అభివృద్ధికి తెలంగాణలో అపార అవకాశాలు ఉన్నాయని, ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. శుక్రవారం సచివాలయంలో తైవాన్ టెక్స్‌టైల్ ఫెడరేషన్ (టీటీఎఫ్) అధ్యక్షుడు జస్టిన్ వాంగ్ నేతృత్వంలో 11 మంది ప్రతినిధుల బృందం మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వల్పకాలంలోనే టెక్స్‌టైల్ రంగంలో ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఎదిగిందని, రాష్ట్ర పారిశ్రామిక జీఎస్‌వీఏ 2024-25లో రూ.2.77 లక్షల కోట్లుగా ఉందని చెప్పారు. ఇందులో టెక్స్‌టైల్ రంగం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు.

# మహీంద్రా సరికొత్త మాడల్.. ప్రారంభ ధర రూ.8.94 లక్షలు



హైదరాబాద్,: ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా..రాష్ట్ర మార్కెట్లోకి ఎక్స్‌యూవీ 3ఎక్స్‌వో రెవేక్స్ మాడల్‌ను విడుదల చేసింది. మూడు రకాల్లో లభించనున్న ఈ కారు రూ.8.94 లక్షల నుంచి రూ.12.99 లక్షల గరిష్ఠ ధరల్లో లభించనున్నది. పది లక్షల లోపు ధర కలిగిన ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో పోటీని మరింత తీవ్రతరం చేయాలనే ఉద్దేశంతో సంస్థ ఈ నూతన మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. 26 ఇంచుల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 4 స్పీకర్లు, 35 స్టాండర్డ్ ఫీచర్లు, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, సింగిల్-పాన్ సన్‌రూఫ్, రీమోట్ కీలెస్ ఎంట్రీ వంటి ఫీచర్స్‌తో తయారు చేసింది.

# మరింత తగ్గిన పుత్తడి.. తులం ధరపై రూ.500 డౌన్



న్యూఢిల్లీ,: బంగారం ధరలు వరుసగా రెండో రోజు తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయ వాణిజ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం నుంచి ఈక్విటీలకు మళ్లించడంతో వీటి ధరలు భారీగా పడిపోయాయి. ఢిల్లీ బులియన్ మార్కెట్లో శుక్రవారం తులం ధర రూ.500 తగ్గి రూ.99,120కి చేరుకున్నట్టు ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. దీంతోపాటు 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధరకూడా అంతే స్థాయిలో తగ్గి రూ.98,750కి పరిమితమైంది. ప్రతీకార సుంకాల విధింపు మరింత సరళతరం కావడం, అమెరికా కరెన్సీ డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడంతో బంగారానికి గిరాకీ తగ్గిందని, దీంతో ధరలు తగ్గుముఖం పట్టాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లపై శీతకన్ను..
# కేటాయింపులో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం




**7వేల ఎకరాల భూమి సిద్ధం చేసిన గత బీఆర్ఎస్ సర్కారు**

**ప్రభుత్వ వైఖరితో ఆహార శుద్ధి పరిశ్రమకు విఘాతం**

రాష్ట్రంలో ఆహార శుద్ధి పరిశ్రమ భవితవ్యం అగమ్యగోచరంగా తయారైంది. వ్యవసాయం, పరిశ్రమలను అనుసంధానం చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకు డిమాండ్‌ను పెంచాలనే లక్ష్యానికి కాంగ్రెస్ సర్కారు నిర్వాహకంతో తూట్లుపడ్డాయి. జిల్లాల వారీగా ఉత్పత్తి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులను ఎక్కడికక్కడే ప్రాసెసింగ్ చేయాలన్న సంకల్పంతో గత కేసీఆర్ ప్రభుత్వం దాదాపు 7 వేల ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని సిద్ధం చేసినా..ప్రస్తుత రేవంత్ ప్రభుత్వం దాన్ని పట్టించుకోవడం లేదు. గడిచిన ఏడాదిన్నరలోగా ఈ రంగాలను ఆదుకోవడానికి సర్కార్ ఒక్క పైసా విడుదల చేయలేదు. తెలంగాణ ఏర్పాటు తరువాత బీఆర్ఎస్ సర్కారు ప్రణాళికాబద్ధంగా ఒక్కో రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నది. ఇందులో భాగంగా నీటిపారుదల రంగం అభివృద్ధితో వ్యవసాయ దిగుబడులు భారీగా పెరిగాయి. దీంతో జిల్లాలవారీగా ఎక్కడ పండే వ్యవసాయ ఉత్పత్తులను ఇక్కడే ప్రాసెస్‌చేసి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌కు ఎగుమతి చేయాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ మినహా మిగిలిన 9 ఉమ్మడి జిల్లాల్లో ప్రత్యేక ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లను ఏర్పాటు చేసింది. భూసేకరణ ద్వారా రైతులను ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశంతో జిల్లాలవారీగా 7,149 ఎకరాల ప్రభుత్వ భూములను గుర్తించి టీజీఐఐసీకి అప్పగించింది. రైస్ మిల్లులు, పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలు, మిల్లెట్స్, పంచదార, వంటనూనెలు, పాల ఉత్పత్తులు, వివిధ రకాల పానియాలు ఉత్పత్తిచేసే పరిశ్రమలకు ఈ భూములను కేటాయించాలని నిర్ణయించారు.

**ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లకోసం జిల్లాలవారీగా సిద్ధం చేసిన ప్రభుత్వ భూముల వివరాలు...**

| జిల్లా | గ్రామం | భూమి (ఎకరాలు) | జిల్లా | గ్రామం | భూమి (ఎకరాలు) |
|---|---|---|---|---|---|
| కరీంనగర్ | ఓగులాపూర్ | 448.38 | జోగులాంబ గద్వాల్ | దోర్నాల | 166.10 |
| మంచిర్యాల | భుద్దకలాన్ | 355.00 | మహబూబాబాద్ | మేడిపల్లి | 100.00 |
| పెద్దపల్లి | ర్యాకల్‌దేవ్‌పల్లి | 101.22 | ఖమ్మం | రఘునాథపాలెం | 157.04 |
| కామారెడ్డి | లింగంపల్లి | 675.02 | నల్లగొండ | వెలిమినేడు | 102.19 |
| సంగారెడ్డి | లింగంపల్లి, కాంకోల్ | 128.10 | సిరిసిల్ల | సర్దాల | 280.32 |
| వికారాబాద్ | అర్కతల | 174.00 | నాగర్‌కర్నూల్ | వంగూర్ | 412.00 |
| జగిత్యాల | మెట్లచిత్తాపూర్ | 197.07 | నిర్మల్ | బాసర | 620.00 |
| జనగాం | దేవరుప్పల | 145.00 | నారాయణపేట | కంసాన్‌పల్లి | 1024.18 |
| నిజామాబాద్ | ఇసన్నపల్లి | 165.24 | సిద్దిపేట | వర్గల్ | 1457.00 |
| వరంగల్(అర్బన్) | వంగర | 141.08 | వరంగల్(రూరల్) | ఎల్గూర్ | 160.00 |
| వనపర్తి | సంకిరెడ్డిపలి | 141.00 | మొత్తం | | 7149.94 |

### ప్రభుత్వం నిధులిస్తే అభివృద్ధి చేస్తాం: టీజీఐఐసీ

కేసీఆర్ ప్రభుత్వ సంకల్పానికి మద్ధతుగా పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకువచ్చిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కాంగ్రెస్ సర్కార్ మొండిచెయ్యి చూపించింది. గతంలో టీజీఐఐసీ అభివృద్ధి చేసిన భూములను పరిశ్రమలకు కేటాయించాల్సి ఉండగా, నూతన ప్రభుత్వం రావడంతో వారి ఆశలపై నీళ్లు చల్లారు. ఆహార శుద్ధి పరిశ్రమ కోసం గుర్తించిన భూములు అలాగే ఉండిపోయాయి. ప్రభుత్వం నుంచి ఉలుకూ పలుకూ లేకపోవడంతో టీజీఐఐసీ అధికారులు సైతం తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు నిధులిస్తే తాము పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. భూములను అభివృద్ధిచేస్తే పరిశ్రమల ఏర్పాటుకు చాలామంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సిద్ధంగా ఉన్నారని వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వం మాత్రం ఆ దిశగా దృష్టి పెట్టడంలేదు.

### ఆహార శుద్ధి పరిశ్రమతో ప్రయోజనాలు..

వరి, పప్పుధాన్యాలు, మొక్కజొన్న, సోయా, జొన్నలు, చెరుకు, వేరుశనగ, పామాయిల్ పంటలు పండనున్నాయి.

వీటితోపాటు కోళ్లఫారాలు, పాల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించే అవకాశాలున్నాయి.



# సొంతింటి కలను నిజం చేసుకోవడానికి..
# జాయింట్ హోమ్‌లోన్ మంచిదా? పర్సనల్ లోన్ బెస్టా?

యువ దంపతులు ఇంటి రుణం తీసుకునేటప్పుడు జాయింట్ హోమ్ లోన్ లేదా వ్యక్తిగత రుణాల గురించి ఆలోచిస్తుంటారు. ఆర్థిక నిపుణులు జాయింట్ హోమ్ లోన్‌ను సిఫార్సు చేస్తున్నారు. తక్కువ వడ్డీ రేట్లు, ఎక్కువ చెల్లింపు కాలం, మరియు డబుల్ టాక్స్ ప్రయోజనాలు జాయింట్ లోన్‌కు ప్రధాన ప్రయోజనాలు. సొంత ఇల్లు కలిగి ఉండాలనే కల చాలా మందికి ఉంటుంది. ప్రస్తుత కాలంలో దంపతులిద్దరూ ఉద్యోగాలు చేస్తూ.. ఎప్పటికైనా మంచి ఇల్లు కొనాలని, కట్టుకోవాలని అనుకుంటూ ఉంటారు. అయితే.. సాఫ్ట్‌వేర్ రంగంలో ఉండేవారు ఎక్కువగా హోమ్ లోన్ తీసుకొని ఇల్లు లేదా ఫ్లాట్ కొనుకుంటూ ఉంటారు. అయితే మరి యువ జంటలు జాయింట్ హోమ్ లోన్ తీసుకుంటే మంచిదా? లేక ఇద్దరూ పర్సనల్ లోన్ తీసుకుంటే మంచిదా అనే విషయంపై ఆర్థిక నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు చూద్దాం.. జాయింట్ హోమ్ లోన్, పర్సనల్ లోన్ రెండూ చాలా భిన్నమైనవి. కొన్ని సార్లు తమకు సెట్‌కాని లోన్‌ను ఎంపిక చేసుకోవడం వల్ల నష్టపోతారు. వడ్డీ రూపంలో ఎక్కువగా చెల్లించాల్సి వస్తుంది. ఆర్థిక నిపుణుల ప్రకారం దంపతులిద్దరూ పర్సనల్ లోన్ తీసుకోవడం కంటే.. జాయింట్ హోమ్ లోన్ తీసుకోవడమే ఉత్తమం అని అంటున్నారు. అందుకు గల కారణాలను కూడా వివరించాడు..

తక్కువ వడ్డీ

జాయింట్ హోమ్ లోన్‌కు సాధారణంగా పర్సనల్ లోన్ కంటే తక్కువ వడ్డీ రేట్లు ఉంటాయి. భారతదేశంలో నేడు గృహ రుణ రేట్లు సంవత్సరానికి 8%-%9 శాతంగా ఉన్నాయి. అయితే వ్యక్తిగత రుణాలు 16 శాతం లేదా అంతకంటే ఎక్కువగా ఉన్నాయి. జాయింట్ హోమ్ లోన్‌తో మరో ప్లస్ పాయింట్ ఏమిటంటే తిరిగి చెల్లించే కాలం. గృహ రుణాలు 20%-%30 సంవత్సరాల వరకు ఉంటాయి, ఇది నెలవారీ %జువీ×%ని సరసమైనదిగా ఉంచుతుంది. వ్యక్తిగత రుణాలు సాధారణంగా 1%-%5 సంవత్సరాలలోపు చెల్లించాల్సి ఉంటుంది, దీని వలన నెలవారీ వాయిదాలు చాలా ఎక్కువగా ఉంటాయి.

డబుల్ టాక్స్ సేవింగ్స్

ఉమ్మడి గృహ రుణాలు మరో పెద్ద ప్రయోజం ఏంటంటే.. పన్ను ప్రయోజనాలు. భాగస్వాములిద్దరూ సెక్షన్ 80%జ% కింద అసలు చెల్లింపుపై ఒక్కొక్కరికి రూ.1.5 లక్షల వరకు, సెక్షన్ 24(%ఎ%) కింద వడ్డీపై ఒక్కొక్కరికి రూ.2 లక్షల వరకు పన్ను మినహాయింపులను క్లెయిమ్ చేసుకోవచ్చు. ఇది ప్రతి సంవత్సరం అందమైన పొదుపును జోడించవచ్చు.

# మీ బ్యాంకు ఖాతాలో పరిమితికి మించి డిపాజిట్ చేస్తే ఏమవుతుంది? ఇవి తప్పకుండా తెలుసుకోండి



ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికి బ్యాంకు అకౌంట్ ఉంటుంది. కొందరు డబ్బులను దాచుకోవాలంటే పొదుపు ఖాతాలో డిపాజిట్ చేస్తుంటారు. మరి కొందరేమో ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఇతర మార్గాలలో డిపాజిట్స్ చేస్తుంటారు. పొదుపు ఖాతాలో పరిమితికి మించి డిపాజిట్ చేస్తే ఇబ్బందులు ఎదుర్కొవాల్సి ఉంటుంది. నేటి కాలంలో ప్రతి ఒక్కరికీ బ్యాంకులో పొదుపు ఖాతా అవసరం. ప్రభుత్వ పథకాలన్నీ సద్వినియోగం చేసుకోవాలంటే బ్యాంకు ఖాతా తప్పనిసరి. అయితే అది లేకుండా డిజిటల్ లావాదేవీలు జరగవు. భారతదేశంలో బ్యాంకు ఖాతా తెరవడానికి ఎటువంటి పరిమితి లేదు. దీని కారణంగా ప్రతి వ్యక్తికి రెండు లేదా అంతకంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలు ఉంటాయి. పొదుపు ఖాతాలో మీ డబ్బు కూడా సురక్షితంగా ఉంటుంది. ఎప్పటికప్పుడు బ్యాంకు ఈ డిపాజిట్ చేసిన మొత్తానికి వడ్డీని కూడా ఇస్తుంది. నిబంధనల ప్రకారం.. జీరో బ్యాలెన్స్ ఖాతా మినహా అన్ని ఖాతాలలో మినిమమ్ బ్యాలెన్స్ ఉంచడం అవసరం. లేకపోతే బ్యాంక్ మీకు పెనాల్టీని వసూలు చేస్తుంది. అయితే ఈ మధ్య కాలంలో కొన్ని బ్యాంకులు నిబంధనలు మార్చాయి. ఎలాంటి మినిమమ్ బ్యాలెన్స్ లేకున్నా ఎలాంటి పెనాల్టీ వేయడం లేదు.

### మీరు ఖాతాలో ఎంత డబ్బు ఉంచవచ్చో తెలుసా?

నిబంధనల ప్రకారం, మీరు మీ సేవింగ్స్ ఖాతాలో ఎంత డబ్బునైనా ఉంచుకోవచ్చు. దీనికి పరిమితి లేదు. అయితే మీ ఖాతాలో జమ చేసిన మొత్తం ఎక్కువై అది ఆదాయపు పన్ను పరిధిలోకి వస్తే, ఆ ఆదాయ మూలాన్ని మీరు చెప్పాల్సి ఉంటుంది. ఇది కాకుండా, బ్యాంకు శాఖకు వెళ్లి నగదు డిపాజిట్ చేయడానికి, నగదు ఉపసంహరించుకోవడానికి పరిమితి ఉంది. కానీ చెక్కు లేదా ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా మీరు సేవింగ్స్ ఖాతాలో రూ. 1 నుండి వేల, లక్షలు, కోట్ల వరకు ఎంత మొత్తాన్ని అయినా డిపాజిట్ చేయవచ్చు.



నగదు డిపాజిట్ చేయడానికి ఇవీ నిబంధనలు

రూ.50,000 లేదా అంతకంటే ఎక్కువ నగదును బ్యాంకులో డిపాజిట్ చేస్తే, దానితో పాటు మీ పాన్ నంబర్‌ను కూడా అందించాలని నిబంధన చెబుతోంది. మీరు ఒక రోజులో రూ. 1 లక్ష వరకు నగదు డిపాజిట్ చేయవచ్చు. అలాగే, మీరు మీ ఖాతాలో క్రమం తప్పకుండా నగదు జమ చేయకపోతే ఈ పరిమితి రూ. 2.50 లక్షల వరకు ఉంటుంది. ఇది కాకుండా ఒక వ్యక్తి తన ఖాతాలో ఒక ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా రూ.10 లక్షల నగదు జమ చేయవచ్చు. ఈ పరిమితి మొత్తం ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఖాతాలతో పన్ను చెల్లింపుదారులకు వర్తిస్తుంది.

ఇది కూడా చదవండి: %ూబస్త్రబర్ చీవష =బశ్రీవం%: వినియోగదారులకు అలర్ట్.. ఆగస్ట్ 1 నుంచి ఏయే నియమాలు మారనున్నాయో తెలుసా?

**10 లక్షలకు పైగా డిపాజిట్లపై ఐటీ శాఖ నిఘా**

ఒక వ్యక్తి ఆర్థిక సంవత్సరంలో రూ. 10 లక్షల కంటే ఎక్కువ నగదు డిపాజిట్ చేస్తే, ఆ విషయాన్ని బ్యాంకు ఆదాయపు పన్ను శాఖకు తెలియజేయాలి. అటువంటి పరిస్థితిలో వ్యక్తి ఈ ఆదాయ మూలాన్ని చెప్పాల్సి ఉంటుంది. వ్యక్తి ఆదాయపు పన్ను రిటర్న్‌లో మూలం గురించి సంతృప్తికరమైన సమాచారాన్ని ఇవ్వలేకపోతే అతను ఆదాయపు పన్ను శాఖ రాడార్ కిందకు రావచ్చు. అలాగే అతనిపై విచారణ నిర్వహించవచ్చు. పట్టుబడితే భారీ జరిమానా విధించవచ్చు. వ్యక్తి ఆదాయ వివరాలు వెల్లడించకపోతే డిపాజిట్ చేసిన మొత్తంపై 60 శాతం పన్ను, 25 శాతం సర్‌ఛార్జ్, 4 శాతం సెస్ విధించవచ్చు. ఇందులో నిబంధనలు కూడా మారవచ్చు. దాన్ని బట్టి మీకు ఛార్జీలు ఉంటాయని గుర్తించుకోండి.

# స్పోర్ట్స్

## బాయ్?కాట్ ఆసియా కప్- పై ఫ్యాన్స్ ఫైర్!




### ఆసియా కప్? షెడ్యూల్- బీసీసీఐపై ఫ్యాన్స్ గరం గరం!- ట్రెండింగ్?లో బాయ్?కాట్ బ్యాష్?ట్యాగ్

2025 : 2025 ఆసియా కప్?లో దాయాది పాకిస్థాన్?తో భారత్ క్రికెట్ మ్యాచ్ ఆడడం పట్ల అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పహల్గామ్ అటాక్ తర్వాత పాకిస్థాన్?తో మ్యాచ్?లు ఏంటని బీసీసీఐపై ఫైర్ అవుతున్నారు. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఎట్టకేలకు శనివారం టోర్నమెంట్? షెడ్యూల్ ఖరారు చేస్తూ ప్రకటన విడుదల చేసింది. సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు టోర్నీ జరగనుందని వెల్లడించింది. ఈ టోర్నీలో గ్రూప్ దశలో భారత్- పాకిస్థాన్ మ్యాచ్ రెండు సార్లు ఉండనుంది. సెప్టెంబర్ 14, 21 తేదీ (గ్రూప్, సూపర్ 4 దశ)ల్లో ఇండోపాక్ మ్యాచ్ ఉంది. అయితే పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాక్?తో మ్యాచ్?లు ఆడకూడదని ఫ్యాన్స్ నుంచి డిమాండ్లు వినిపించాయి. దీనికి పలువురు మాజీలు సైతం మద్దతిచ్చారు. ఈ నేపథ్యంలోనే రీసెంట్?గా వరల్డ్ ఛాంపియన్?షిప్ లెజెండ్స్ టోర్నమెంట్?లో కూడా భారత్- పాక్ మ్యాచ్ క్యాన్సిల్ అయ్యింది. అయితే ఇప్పుడు ఆసియా కప్? షెడ్యూల్ చూసిన తర్వాత ఫ్యాన్స్ బీసీసీఐపై మండిపడుతున్నారు. బాయ్?కాట్ ఆసియా కప్? అనే హ్యాష్?ట్యాగ్?ను సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. ఆసియా కప్?లో భారత్- పాక్ మ్యాచ్ నిర్వహణపై బీసీసీఐ మరోసారి ఆలోచించాలని కామెంట్లు చెస్తున్నారు. బీసీసీఐ, దేశ ప్రజల మనోభావాల కంటే ఎక్కువగా కామర్షియల్?గా ఆలోచిస్తుందని అంటున్నారు.

### ?మనతోనే ఆదాయం- మనపైనే దాడి!

ఈ టోర్నీ లీగ్?లో రెండుసార్లు, కుదిరితే ఫైనల్?లోనూ ఆడితే భారత్- పాక్ మధ్య మూడు మ్యాచ్?లు ఉంటాయి. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డులు భారీగా ఆదాయం సమకూరుతుంది. అయితే పాక్ క్రికెట్ బోర్డు, ఆ దేశ ప్రభుత్వం చేతుల్లోనే ఉంటుంది. దీంతో మనతో మ్యాచ్ ఆడగా, వచ్చిన డబ్బును మనపైనే దాడులు చేసేందుకు ఉపయోగిస్తుందని ఓ నెటిజన్ కామెంట్ చేశారు. అలాగే భారత్ ఆర్మీపై గౌరవం ఉంటే , పాక్?తో భారత్ క్రికెట్ మ్యాచ్ ఆడవద్దు. లేదంటే టోర్నీని బాయ్?కట్ చేయండంటూ మరో అభిమాని పోస్ట్ షేర్ చేశాడు. మరి ఫ్యాన్స్ కామెంట్లను బీసీసీఐ సీరియస్?గా తీసుకుంటుందా? టోర్నీ నిర్వహణ గురించి లేదా పాక్?తో మ్యాచ్?ల గురించి పునరాలోచన చేస్తుందా అన్నది ఆసక్తి కరంగా మారింది. ఇంతటి సున్నితమైన అంశాన్ని బీసీసీఐ ఎలా డీల్ చేస్తుందోనని అందరికీ ఆసక్తి నెలకొంది. కాగా, 2025 ఎడిషన్ ఆసియా కప్ టోర్నీకి ఆతిథ్య హక్కులు భారత్?వే. అయితే భారత్?లో ఆడేందుకు పాక్ అంగీకరించకపోవడంతో టోర్నీని యూఏఈ వేదికగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు రీసెంట్?గా షెడ్యూల్ రిలీజైంది.

## ఇంగ్లాండ్ 669 ఆలౌట్ - పోరాడుతున్న శుభ్‌మన్ గిల్?, కేఎల్ రాహుల్?!



### భారత్? వర్సెస్? ఇంగ్లాండ్ నాలుగో టెస్ట్- సెంచరీ (141 పరుగులు) కొట్టిన బెన్ స్టోక్స్? పోరాడుతున్న గిల్?, రాహుల్?- నాలుగో రోజు స్కోర్?, హైలెట్స్ ఇవే!

ఇండియాతో జరుగుతున్న నాలుగో టెస్ట్?లో ఇంగ్లాండ్? 669 పరుగులకు ఆలౌట్ అయ్యింది. అయితే నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ రెండు వికెట్లు కోల్పోయి 174 పరుగులు చేసింది. అంటే భారత్ ఇంకా 137 రన్స్ వెనుకంజలో ఉంది.

### స్టోక్స్ రికార్డ్ సెంచురీ

నాలుగో రోజు ఆట మొదలయ్యాక బుమ్రా బౌలింగ్?లో లియామ్? డాసన్? (26 పరుగులు) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఈ క్రమంలో బెన్ స్టోక్స్ సెంచరీ పూర్తి చేశాడు. ఒకే టెస్ట్?లో ఐదు వికెట్లు తీయడం సహా ఒక సెంచరీ చేసిన ఐదో కెప్టెన్?గా బెన్? స్టోక్స్? రికార్డ్ సృష్టించాడు. 42 ఏళ్ల తర్వాత టెస్టుల్లో ఈ ఫీట్ నమోదు కావడం గమనార్హం. బెన్? స్టోక్స్ కంటే ముందు డెన్నీస్ అట్కిన్సన్ (1955), గ్యారీ సోబర్స్ (1966), ముస్తాక్ మహమ్మద్ (1977), ఇమ్రాన్ ఖాన్ (1983) ఈ ఘనత సాధించారు. చివరికి బెన్? స్టోక్స్ (141 పరుగుల) వద్ద ఔట్? అయ్యాడు. జడేజా బౌలింగ్?లో బ్రైడన్ కార్స్ (47 పరుగులు) వెనుదిరిగాడు. దీనితో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్?లో 669 పరుగులకు అలౌట్ అయ్యింది. అంటే భారత్ కంటే 311 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించింది. తొలి ఇన్నింగ్స్?లో భారత్? 358 పరుగులకు ఆలౌట్ అయిన విషయం తెలిసిందే.

### పోరాడుతున్న గిల్?, రాహుల్?

రెండో ఇన్నింగ్స్? ప్రారంభించిన టీమ్ ఇండియాకు తొలి ఓవర్?లోనే గట్టి షాక్ తగిలింది. యశస్వి జైస్వాల్? (0) ఫస్ట్? స్లిప్?లో రూట్?కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తరువాత వోక్స్ వేసిన బాల్?కు సాయి సుదర్శన్? సెకండ్? స్లిప్?లో హ్యారీ బ్రూక్?కు క్యాచ్ ఇచ్చి గోల్డెన్ డక్ అయ్యాడు. అయితే కష్టాల్లో ఉన్న టీమ్?ను ఆదుకునే బాధ్యతను శుభ్?మన్ గిల్?, కేఎల్ రాహుల్? భుజానికి ఎత్తుకున్నారు. ఇద్దరూ ఆచితూచి ఆడారు. ఈ క్రమంలోనే శుభ్?మన్? గిల్? 77 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. మరోవైపు కేఎల్ రాహుల్ కూడా నిలకడగా ఆడుతూ 141 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేశాడు. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ స్కోర్ 174/2. అంటే భారత్ ఇంకా 137 రన్స్ వెనుకంజలో ఉంది. ప్రస్తుతం కేఎల్ రాహుల్? (81 పరుగులు), గిల్ (75 పరుగులు)తో ఉన్నారు.

## మచ్చా మీ నుంచి కాస్త ఇంగ్లీష్ వినాలనుకుంటున్నా!'

మాంచెస్టర్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్- మైక్?లో రికార్డైన జైస్వాల్ సరదా వ్యాఖ్యలు

భారత్- ఇంగ్లాండ్ మధ్య మాంచెస్టర్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్టులో ఆతిథ్య జట్టు పైచేయి సాధించింది. మూడో రోజు ఆట ముగిసేసరికి మొదటి ఇన్నింగ్స్?లో 7 వికెట్ల నష్టానికి 544 రన్స్ చేసింది. అంటే భారత్ కంటే 186 పరుగల ఆధిక్యంలో కొనసాగుతోంది. అయితే మూడో రోజు గేమ్?లో జరిగిన ఓ ఫన్నీ మూమెంట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. టీమ్ ఇండియా ఓపెనర్ యశస్వీ జైస్వాల్ చేసిన వ్యాఖ్యలు మైక్?లో రికార్డయ్యాయి. అవి కాస్త నెటిజన్లకు నవ్వు తెప్పిస్తున్నాయి. అసలు జైస్వాల్ ఏమన్నాడంటే?

జైస్వాల్ ఫన్నీ కామెంట్స్

మూడో రోజు భారత్ బౌలింగ్ సమయంలో యశస్వీ జైస్వాల్ కొన్ని హాస్యాస్పదమైన పదాలను సరదగా మాట్లాడాడు. "మచ్చా, నాకు ఇక్కడ కొంత ఇంగ్లీష్ కావాలి. నేను మీ నుంచి కొంత ఇంగ్లీష్ వినాలనుకుంటున్నాను. కమాన్!" అని వ్యాఖ్యానించాడు. దీంతో జైస్వాల్ ఫన్?గా మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, మూడో రోజు మొదటి సెషన్?లో ఇంగ్లాండ్ బ్యాటర్లు టీమ్ ఇండియా బౌలర్ల సహనానికి పరీక్ష పెట్టారు. భారత బౌలర్ల కఠినమైన బంతులు సంధించినా ఇంగ్లీష్ బ్యాటర్లు సునాయాశంగా ఎదుర్కొని పరుగులు బాదారు. అంత క్లిష్టమైన సమయంలో జైస్వాల్ హుషారుగా చప్పట్లు కొడుతూ టీమ్ ఇండియా బౌలర్లను ఉత్సాహపరిచేందుకు ప్రయత్నించాడు.

రికార్డులు దాసోహం

నాలుగో టెస్టు మొదటి ఇన్నింగ్స్?లో 107 బంతుల్లో 58 పరుగుల బాదాడు. అందులో 10 ఫోర్లు, ఓ సిక్సర్ ఉంది. ఈ క్రమంలో ఇంగ్లాండ్ పై 1000 టెస్ట్ పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఈ మైలురాయిని చేరుకున్న 20వ టీమ్ ఇండియా

# మరో ఉదయం మూవీ

## కొడుకు పుడితే అక్కినేని ఇంట మంచి రేసర్!



ప్రస్తుతం ఆ జోడీ ఎంతో సరదాగా గడుపుతుంది. శోభిత కూడా చైతన్యను వివాహం చేసుకున్న తర్వాత సినిమాలకు దూరమైంది. యువ సామ్రాట్ నాగచైతన్య మంచి రేసర్. తల అజిత్ లా బైక్ ...రేసింగ్ అంటే పిచ్చి. చిన్నప్పటి నుంచి చైతన్యకు ఉన్న అలవాటు. ఎన్నో రేసింగ్ కాంపిటీషన్లలో పాల్గొన్నాడు. దేశ విదేశాల్లో రేసింగ్ లో తన సత్తా ఏంటో చూపించాడు. అయితే నటుడైన తర్వాత రేసింగ్ కి మెల్లగా దూరమయ్యాడు. బైక్...కారు రేసింగ్ లాంటివి మంచిది కాదనని...తనపై నిర్మాతలు ఆధారపడి ఉండంతో వాళ్లంతా డిస్టబెన్స్ అవుతారని, అలాగే వ్యక్తిగత జీవితానికి రేసింగ్ శ్రేయస్కరం కాదని భావించి రేసింగ్ కి దూరమయ్యాడు. - స్టార్ డైరెక్టర్ కు ఉన్న వింత అలవాటు కానీ మనసులో నుంచి మాత్రం రేసింగ్ డ్రీమ్ ఇప్పటికీ చెరిగిపోలేదు. ఆ కోరిక..ఆశలు ఇప్పటికీ సజీవం గానే ఉన్నాయి. అప్పుడప్పుడు సమయం చిక్కినప్పుడు రిస్క్ లేని రేసింగ్ చేస్తుంటాడు. అయితే రేసింగ్ లో తాను సాధించలేని సక్సస్ లు అన్నింటిని తన కొడుకు ద్వారా సాధ్యం చేస్తానంటున్నాడు చైతన్య. అవును ఈ విషయాన్ని స్వయంగా ఆయనే తెలిపాడు. సమంతతో విడిపోయిన తర్వాత చైతన్య శోభినతను రెండవి వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. హీరోగా లోకేష్ మూవీ.. ఖైదీ సీక్వెల్ వచ్చేలోపే.. ప్రస్తుతం ఆ జోడీ ఎంతో సరదాగా గడుపుతుంది. శోభిత కూడా చైతన్యను వివాహం చేసుకున్న తర్వాత సినిమాలకు దూరమైంది. అక్కినేని ఇంట కోడలిగా అన్ని బాధ్యతలు నెరవర్తిస్తుంది. అయితే చైతన్య షూటింగ్ తో బిజీగా ఉండటం వల్ల శోభితతో ఎక్కువ సమయం గడలేకపోతున్నానన్నాడు. దీనికి సంబం ధించి ఇద్దరు కొన్ని రూల్స్ కూడా పెట్టుకున్నట్లు తెలిపాడు. %-%ఇంట్లో ఇంటే తప్పకుండా కలిసే భోజనం చేయాలి. సినిమాలకు, షికార్లకు వెళ్లినా ఆ క్షణాలను ప్రత్యేకంగా మార్చుకోవడం. ఈ మధ్యనే రేస్ ట్రాక్ పై శోభితకు డ్రైవింగ్ కూడా నేర్పించాడుట. రేసింగ్ అన్నది తనకో థెరపీ లాంటిదన్నాడు. 50 ఏళ్లు వచ్చే సరికి ఇద్దరు పిల్లలు..లేదా ఒకరు. కొడుకు పుడితే మాత్రం కచ్చితంగా తనని రేసింగ్ కాంపిటీషన్ లోకి దించుతానన్నాడు. కూతురు పుడితే మాత్రం తన ఇష్టప్రకారం పంపిస్తానన్నాడు. పిల్లలతో సమయం గడపాలని...చిన్నప్పుడు తాను ఎలా ఎంజ్ చేసా డో అలాగే తన పిల్లలు కూడా ఎంజాయ్ చేయడం తాను చూడాలన్నాడు చైతన్య.

## జెనీలియా నేషనల్ పుట్ బాల్ ప్లేయర్!



13 ఏళ్ల తర్వాత ఇటీవలే మళ్లీ జూనియర్%-% సినిమాతో కంబ్యాక్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో జెనీలియా కీలక పాత్రలో ప్రేక్షకుల్ని అలరించింది.అందాల నటి జెనీలియా టాలీవుడ్ లో ఓ వెలుగు వెలిగిన సంగతి తెలిసిందే. %-%సత్యం%-%తో పరిచయమైన అమ్మడు %-%సాంబ%-, -% సైనా అల్లుడుహ్యాపీ%-, -%బొమ్మరిల్లు%-% లాంటి ఎన్నో సినిమాల్లో నటించింది. నటిగా తనకంటూ ఓ ఇమేజ్ ని క్రియేట్ చేసుకుంది. అప్పటి యువతలో ఓ కలల రాణిగా వెలిగిపోయింది. ఈ సినిమాలన్నింటి కంటే ముందే %-%బోయ్స్%-% చిత్రంలో నటించింది. అటుపై బాలీవుడ్ కి వెళ్లిన తర్వాత తెలుగు సినిమాలకు దూరమైంది. రితీష్ దేశ్ ముఖ్ తో వివాహం తర్వాత సినిమాలంటే ఆసక్తి కూడా తగ్గించింది. - స్టార్ డైరెక్టర్ కు ఉన్న వింత అలవాటు 13 ఏళ్ల తర్వాత ఇటీవలే మళ్లీ %-%జూనియర్%-% సినిమాతో కంబ్యాక్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో జెనీలియా కీలక పాత్రలో ప్రేక్షకుల్ని అలరించింది. తెరపై కనిపించినంత సేపు సీరియస్ పాత్రలో ఎంగేజ్ చేసింది. కంబ్యాక్ పరంగా జెనీలియాకు మంచి రోల్ పడిందని చెప్పొచ్చు. మరి నటిగా కొనసాగుతుందా? లేదా? అన్నది అమ్మడి చేతుల్లోనే ఉంది. జెనీలియాకు మాత్రం టాలీవుడ్ మంచి అవకాశాలు ఇచ్చే ఛాన్స్ ఉంది. అక్క..వదిన పాత్రలకు జెనీలియా నవతరం హీరోల సినిమాల్లో పర్పెక్ట్ సూటవుతుంది. %ూశ్రీంశీ =ఝఱ% - కొడుకు పుడితే అక్కినేని ఇంట మంచి రేసర్! స్టార్ హీరోల చిత్రాలకు పర్పెక్ట్ ఛాయిస్ గా చెప్పొచ్చు. కానీ ఛాన్స్ తీసుకోవడమా? లేదా? అన్నది ఆమె చేతుల్లో పనే. ఆ సంగతి పక్కన బెడితే జెనీలియా మంచి పుట్ బాల్ ప్లేయర్ అన్న సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని తానే స్వయంగా రివీల్ చేసింది. చిన్నప్పటి నుంచి పుట్ బాల్ ఆడే అలవాటు ఉంది. ఆ అలవాటు కేవలం టైంపాస్ గా మాత్రమే కాకుండా సీరియస్ ప్రయత్నాలు చేసి జాతీ య స్థాయిలో పుట్ బాల్ ప్లేయర్ గా ఎదిగిందిట. ఇంటర్మీడియట్ లో పాకెట్ మనీ కోసం మోడలింగ్ లోకి వచ్చిందిట. ఆ తర్వాత నటిగా కెరీర్ అను కోకుం డానే మొదలైందని తెలిపింది. అలాగే జెనీలియా టాలీవుడ్ లో నటించిన మూడవ చిత్రం కూడా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ సినిమాతోనే తెరకెక్కింది. నితిన్ హీరోగా నటించిన %-%సై%-% చిత్రం లో జెనీలియా హీరోయిన్ గా నటించింది. ఆ సినిమా రగ్బీ ఆట ఆధారంగా రాజమౌళి తెరకెక్కించిన సంగతి తెలిసిందే.

## హీరోగా లోకేష్ మూవీ.. ఖైదీ సీక్వెల్ వచ్చేలోపే..



కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. సినిమాలపై మక్కువతో కస్టమర్ డిలైట్ షార్ట్ ఫిల్మ్ తీసి మెప్పించారు. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. సినిమాలపై మక్కువతో కస్టమర్ డిలైట్ షార్ట్ ఫిల్మ్ తీసి మెప్పించారు. ఆ తర్వాత కార్తీక్ సుబ్బరాజు వల్ల ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. మా నగరం మూవీతో డైరెక్టర్ గా ఎంట్రీ ఇచ్చారు. అనంతరం ఖైదీతో స్టార్ డైరెక్టర్ గా మారిపోయారు. మాస్టర్ తో మళ్లీ అలరించగా.. విక్రమ్ చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్నారు. ఆ తర్వాత లియోతో ప్రేక్షకుల మందుకు వచ్చినా అనుకున్న రేంజ్ లో హిట్ సాధించలేకపోయారు. కానీ క్రేజ్ మాత్రం అస్సలు తగ్గలేదు. ఇప్పుడు కూలీ మూవీతో థియేటర్స్ లో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆగస్టు 14న రిలీజ్ కానుందీ చిత్రం. %ూశ్రీంశీ =ఝఱ% - స్టార్ డైరెక్టర్ కు ఉన్న వింత అలవాటు కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా నటించిన ఆ సినిమాపై ఇప్పటికే ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. బ్లాక్ బస్టర్ హిట్ పక్కా అని అంతా ఫిక్స్ అయ్యారు. అదే సమయంలో లోకేష్ లైనప్ లో బోలెడ్ భారీ చిత్రాలు ఉన్న విషయం తెలిసిందే. ఖైదీ 2, విక్రమ్ 2, రోలెక్స్ సినిమాలను లోకేష్ కనగరాజ్ తీయనున్నారు. ఆ తర్వాత బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ తో ఓ సినిమా ప్లాన్ చేశారు. అలా ఫుల్ బిజీగా ఉన్న ఆయన.. ఇప్పుడు హీరోగా ఎంట్రీ ఇచ్చేందుకు కూడా రెడీ అవుతున్నారు. ఇప్పటికే ఆ విషయాన్ని లోకేష్ కనగరాజ్ వెల్లడించారు. డైరెక్టర్ అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్న సినిమాతో తెరగేట్రం చేయనున్నారని టాక్. - కొడుకు పుడితే అక్కినేని ఇంట మంచి రేసర్! గ్యాంగ్ స్టర్ మూవీగా లోకేష్ కనగరాజ్ హీరోగా డెబ్యూ సినిమా రానుందని ఇప్పుడు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే బ్యాక్ గ్రౌండ్ లో సినిమా వర్క్స్ స్టార్ట్ అయ్యాయని తెలుస్తోంది. సినిమా కోసం బాగా బరువు తగ్గి.. కండల కోసం వర్కౌట్స్ చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. గడ్డం కూడా ఫుల్ గా పెంచుతున్నట్లు సినీ వర్గాల్లో వినికిడి. అయితే ఖైదీ-2 మూవీ స్టార్ట్ చేయడానికి ఇంకా టైమ్ పడుతుందట. అందుకే ఈలోపు హీరోగా సినిమాను కంప్లీట్ చేస్తానని లోకేష్ తెలిపారు. అదే సమయంలో డైరెక్టర్ అరుణ్ కూడా కెప్టెన్ మిల్లర్ తర్వాత ధనుష్ తో ఇళయరాజా బయోపిక్ చేయాల్సింది ఉంది. కానీ అది లేట్ కావడంతో ఇప్పుడు లోకేష్ మూవీ తీయనున్నారని సమాచారం.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com